Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 111 Issue No : 111 | శుక్రవారం Friday | డిసెంబర్ 19, 2025 19 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం..

### 29వ అంతర్జాతీయ గౌరవం

- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన




ఒమన్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీ య గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం. అంతకు ముందు, ప్రధాని మోదీ, ఒమన్

2 పేజీలో..




## సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్



- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు
- ధైర్యంతో సంస్కరణలు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్న మంత్రి పయ్యావుల
- ముఖ్యమంత్రికి అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- టీమ్ వర్క్‌తోనే బిజినెస్ రిఫార్మర్ అవార్డు దక్కిందని సీఎం వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం పట్ల పలువురు మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు... 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక... రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన 18 నెలల కాలంలో వివిధ సంస్కరణలు అమలు చేశారు. రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటే 25 పాలసీలు తెచ్చారు. దీంతో పాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్ణయించారు. ఇలాంటి అనేక పాలసీలను రూపొందించిన సీఎం చంద్రబాబుకు గుర్తింపుగా ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించింది. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబును దేశంలోని వివిధ ప్రముఖులతో కూడిన జ్యూరీ ఎంపిక చేసింది. గురువారం సచివాలయంలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అవార్డు వచ్చిన అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రిని అభినందించారు.

2 లో



## ఎవ్వరినీ వదలం..!

### అధికారంలోకి రాగానే అవన్నీ రద్దు చేస్తాం

- రెండు నెలల్లో వారిని జైల్లో పెడతాం
- పీపీపీ విధానం ఒకస్కామ్
- అందుకే చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పబోతున్నాం
- మెడికల్ కాలేజీల ప్రవేటికరణ పై వైఎస్ జగన్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ పిపిపి పద్ధతిపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలు అసంపూర్తిగా ఆగిపోవడంతో కూటమి ప్రభుత్వం వాటి నిర్మాణము పిపిపి పద్ధతిలో చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో వైసీపీ అందుకు నిరసనగా కోటి సంతకాల కార్యక్రమం చేపట్టి గురువారం ఆ ప్రతులను గవర్నర్ కు సమర్పించే సందర్భంగా వైసీపీ నాయకులను,కార్యకర్తలను ఉద్దేశించి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"రాష్ట్ర స్థాయిలో ఈ ఉద్యమం గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రాండ్ సక్సెస్ అయింది.





## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

రాయ్ పూర్ : ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో భద్రతా బలగాలతో జరిపిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీ కొండపై ఈరోజు ఉదయం జిల్లా రిజర్వ్ గార్డు బృందానికి మావోయిస్టులు ఉన్నారనే సమాచారం అందించింది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వ్‌గార్డు మావోయిస్టులు ఉన్న ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టినప్పడు కాల్పులు జరిగాయి.

- మిగతా 2లో..

## ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- నేడు ఆరుగురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్న సీఎం
- శనివారం అనకాపల్లిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కు హాజరు




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల కు కేంద్ర సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. నేడు వరుసగా ఆరుగురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్, పెట్రోలియం–సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో భేటీ అవుతారు. కేంద్ర భాగస్వామ్యం తో రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులు, అమలు చేస్తున్న

2 పేజీలో..

## ఏపీలో జనాభా సంక్షోభం...

### రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!

- ఏపీలో వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా.. పడిపోయిన సంతానోత్పత్తి రేటు
- రెండో బిడ్డను కనేవారికి ఫ్రాన్స్, హంగేరీ తరహాలో ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు యోచన
- సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు
- జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు
- మహిళల ఉపాధి భాగస్వామ్యం పెంచి జీఎస్‌డీపీ వృద్ధికి ప్రణాళికలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారిం చేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభాపై ఆధారపడే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తగ్గుతున్న సంతానోత్పత్తి రేటుపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

2 లో

## నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం



- దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి
- అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం
- మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం
- కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు.

2 పేజీలో..

ప్రజాభూమి
శుక్రవారం, డిసెంబర్ 19, 2025 

# సంపాదకీయం

## ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా.. కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేల ంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాం గానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమా లిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోం దని అంటున్నారు. ఒక్క మోదీయే కాదు.. దేశమంతా ఇలాగే తగుల బడింది. అధికా రానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విష యంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయిం పు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశా రు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపిం చడానికి అవసరమైన ఆధారాలను సమర్పిం చలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పడు బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేముల వాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవిం చారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమం ది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయిం ది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్ప కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పడూ ఒకేలా ఉం డాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# ఎవ్వరినీ వదలం...!

అందుకు మీ అందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇక్కడి నుంచి గ్రామస్థాయి వరకు అందరూ అంకితభావంతో పని చేశారు. ఇలాగే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించి, ప్రభుత్వం మెడలు వంచేలా మనం పని చేస్తున్నాం.అందుకే ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు. కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రజా ఉద్యమంలో లక్ష్యాన్ని మించి ఏకంగా 1,04,11,136 సంతకాలు సేకరించడం జరిగింది.అవి ఇప్పటికే లోక్‌భవన్ చేరాయి. అక్కడి సిబ్బంది వాటిని పరిశీలించారు కూడా.

కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు మాటలు వింటుంటే.. ఆశ్చర్యం కలుగుతోంది. తన గ్రాఫ్ పడిపోవడానికి కలెక్టర్లు కారణం అంటున్నారు. కలెక్టర్ల గ్రాఫ్ కాదు పడిపోతోంది. చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోంది. ఎందుకంటే ఆయన ప్రభుత్వం ప్రజలకు ఒక్కటంటే ఒక్క మంచి పని చేయలేదు. మార్చి వస్తే, మూడో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాడు. ఇప్పటికే రెండు బడ్జెట్లు పెట్టాడు. కానీ, ప్రజలకు ఒక్కటంటే ఒక్క మేలు లేదు. గత పథకాలన్నీ సున్నా. కొత్తగా ఏదీ లేదు.మన ప్రభుత్వ హయాంలో క్యాలెండర్ ప్రకటించి, అన్ని పథకాలు పక్కాగా అమలు చేశాం. వాటితో పాటు, అంత కంటే ఎక్కువగా అమలు చేస్తానన్న చంద్రబాబు, ఏదీ చేయలేదు.గతంలో అమలు చేసిన అన్ని పథకాలు రద్దు చేశారు. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ లేవు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. ఆరోగ్యశ్రీ లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు. పిల్లల చదువులు ఆగిపోతున్నాయి. ఇంకా సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ మోసాలు. అసలు ఎక్కడైనా ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు ఎందుకు నడుపుతుంది? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అది ఎందుకు జరుగుతోంది?.ఎందుకంటే, ఒకవేళ ప్రభుత్వమే కనుక.. స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు (ప్రజా రవాణా వ్యవస్థ) నడపకపోతే.. విద్య, వైద్యం, రవాణా ఎవరికీ అందుబాటులో ఉండవు. ఆయా రంగాల్లో మొత్తం ప్రైవేటు రంగం పెత్తనమే ఉంటుంది.కానీ, ఈరోజు అన్ని వ్యవస్థలు



కుప్పకూలిపోయాయి. అసలు ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులు ఎందుకు అంటున్నాడు చంద్రబాబు. మనం గత ఎన్నికల్లో గెల్చిపోయి ఉండకపోతే, ఆర్టీసీ కూడా ఉండేది కాదు. అదే చంద్రబాబు వచ్చి ఉంటే, దాన్ని కచ్చితంగా అమ్మేసేవాడు. ఈరోజు అన్ని వ్యవస్థలు తిరోగమనం. గతంలో అమలైన పథకాలన్నీ రద్దు.

అన్ని ఘనకార్యాలు చేసిన చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ల పనితీరు బాగా లేదనడం దారుణం. ఈరోజు, 1,04,11,136 సంతకాలు సేకరణ ఒక చరిత్ర. అక్టోబరు 7న ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. అక్టోబరు 9న నేను నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించాను. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి డిసెంబరు 10 వరకు ప్రతి ఊరు, గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో మెడికల్ కాలేజీల విషయాన్ని ప్రజలకు వివరించాం. చంద్రబాబు నిర్ణయం వల్ల కలిగే నష్టాలు, అనర్థాల గురించి వివరించాం. ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటైతే.. ఆ సీట్ల వల్ల వైద్య విద్య అందుబాటులోకి రావడమే కాకుండా, అది కూడా తక్కువ వ్యయానికే చదివే అవకాశం కలుగుతుంది.ఇంకా మెడికల్ కాలేజీతో వచ్చే టీచింగ్ ఆస్పత్రి వల్ల అక్కడి ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి.కడపలో మెడికల్ కాలేజీతో 70 కి.మీ పరిధిలో పేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాంతో ఎవరూ ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లరు. ఎందుకంటే, పీజీ మెడికల్ స్టూడెంట్స్, మెడికల్ ప్రొఫెసర్లు అందరూ అందుబాటులో ఉంటారు.అవన్నీ ప్రజలకు వివరించాం కాబట్టే, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. సంతకాలు చేశారు. వారి ఫోన్ నెంబర్లు కూడా ఇచ్చారు. ఎవరూ ఎక్కడా భయపడలేదు. ధైర్యంగా ముందుకొచ్చారు. నవంబరు 12న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాం. మళ్లీ ఈనెల 10న 175 నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించి, కోటి సంతకాలు పత్రాలు జిల్లా కేంద్రాలకు తరలించాం. జిల్లా కేంద్రాల్లో ఈనెల 15న ర్యాలీలు నిర్వహించి, సంతకాలు ప్రజలకు చూపించి, విజయవాడ, తాడేపల్లి తరలించాం.ఈరోజు గవర్నర్‌కి కోటి సంతకాల పత్రాలు చూపుతాం. ఆయనకు ప్రజాభిప్రాయాన్ని, అన్ని అంశాలు వివరిస్తాం. ఆ తర్వాత ఆ పత్రాలు.. కోర్టు ద్వారాలు తడుతాయి. ఆ మేరకు కోర్టులో పిటిషన్ వేస్తాం. వారు ఎప్పుడు కోరినా, ఆ పత్రాలు చూపుతాం. అయినా చంద్రబాబులో చలనం రాదు. ఎందుకంటే ఆయన చర్మం మందం. గతంలో ఎన్.జనార్ధన్‌రెడ్డి సీఎంగా ఉండి, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అనుమతి ఇస్తే, ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.ఇక్కడ ప్రభుత్వం కట్టిన కాలేజీలు ప్రైవేటుపరం చేయడం ఒక స్కామ్ కాగా.. ఆయా కాలేజీల సిబ్బంది జీతాలు రెండేళ్లు ప్రభుత్వం ఇస్తుందట!. ఇది మరో పెద్ద స్కామ్.ఒక మెడికల్ కాలేజీ సిబ్బందికి జీతాల కింద నెలకు దాదాపు రూ.6 కోట్లు ఖర్చవుతాయి. అంటే రెండేళ్లకు దాదాపు రూ.140 కోట్లు. పది కాలేజీలకు కలిపి ఏకంగా రూ.1400 కోట్లు. ఇది ఒక పెద్ద స్కామ్.ఈ స్కామ్ చేసిన వారిని వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే విచారణ చేసి జైలుకు పంపడం ఖాయమని "వైయస్ జగన్ హెచ్చరించారు. అనంతరంలోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ని కలిసి వినతి పత్రాలు సమర్పించారు.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

మొదటి పేజీ తరువాయి

బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన



సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

## సీఎం చంద్రబాబుకు బిజినెస్

# రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

**ఏపీ అభివృద్ధి మంత్రం నాయుడుగిరి: మంత్రులు**

సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ అవార్డు రావడంపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... "ఎకనామిక్ టైమ్స్ సంస్థ సీఎం చంద్రబాబుకు ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నా" అని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎకనామిక్ టైమ్స్ తమ పత్రికలో పేర్కొన్న హెడ్డింగ్ చదివితేనే గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఒకప్పుడు ఈ రాష్ట్రం దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది... అభివృద్ధి వైపు వేగంగా పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే అసాధారణ ధైర్యం అవసరం. అలాంటి ధైర్యం టన్నుల కొద్దీ సీఎం చంద్రబాబుకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 25 కొత్త పాలసీలను ప్రవేశపెట్టింది... ప్రతి రోజూ కొత్తగా ఆలోచించాలని సీఎం ప్రేరణ ఇస్తుంటారు. ముఖ్యమంత్రి ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారు. దేశంలో ఆర్థిక సంస్కరణలను తొలిసారిగా స్వీకరించిన



రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదే. పవర్ సెక్టార్ రిఫార్మ్‌కు శ్రీకారం చుట్టింది కూడా ఆయనే. ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపు కోసం కాకుండా... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. చంద్రబాబు నాయకత్వంతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది."అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

**సహచరులు, అధికారుల క్రెడిట్‌తోనే అవార్డు: సీఎం చంద్రబాబు**

తనకు అవార్డు దక్కడంపై మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు అభినందనలు తెలపడంపై సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను స్వీకరించలేదని, విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. 'ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా నిలిచాం. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 కొత్త పాలసీలతో పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని మరిచిపోలేం. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలరా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి స్పందనతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ చప్పట్లతో మార్మోగింది.

## వెండి పరుగులు.. బంగారం నిలకడ..

# మార్కెట్‌లో మిశ్రమ ట్రెండ్!

- దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల మిశ్రమ స్పందన
- కిలో వెండి ధర రూ.2 లక్షల మైలురాయిని దాటేసింది
- స్పాట్ మార్కెట్‌లో పెరిగి, ఫ్యూచర్స్‌లో తగ్గిన పసిడి ధరలు
- అంతర్జాతీయంగానూ బంగారం, వెండి ధరలు డౌన్
- లాభాల స్వీకరణతో ధరల్లో ఒడుదొడుకులు అంటున్న నిపుణులు



**అమరావతి :** గురువారం దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మిశ్రమంగా కదలాడాయి. స్పాట్ మార్కెట్‌లో బంగారం ధర స్వల్పంగా పెరిగితే, వెండి మాత్రం రికార్డు స్థాయిలో దూసుకెళ్లింది. ఏకంగా కిలో వెండి ధర రూ.2 లక్షల కీలక మైలురాయిని దాటింది. అయితే, ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్లలో మాత్రం ధరలు తగ్గుముఖం పట్టాయి.ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.157 పెరిగి రూ.1,32,474 వద్ద స్థిరపడింది. అదేవిధంగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,21,346కి చేరింది. మరోవైపు వెండి ధర మాత్రం కిలోపై రూ.1,479 పెరిగి రూ.2,01,120 పలికింది. దీంతో దేశీయ మార్కెట్‌లో వెండి సరికొత్త రికార్డును నమోదు చేసింది.దీనికి విరుద్ధంగా, మల్టీ-కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ధరలు తగ్గాయి. ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ 0.50 శాతం క్షీణించి రూ.1,34,218కి చేరగా, మార్చి సిల్వర్ కాంట్రాక్ట్ 1.19 శాతం తగ్గి రూ.2,04,961 వద్ద ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 0.34 శాతం తగ్గి 4,357 డాలర్ల వద్ద, వెండి ధర ఒక శాతం తగ్గి 66.24 డాలర్ల వద్ద కదలాడింది. ఇటీవలి భారీ ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు తగ్గాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం పసిడి, వెండి ధరలు స్థిరీకరణ దశలో ఉన్నాయని, రాబోయే ప్రపంచ ఆర్థిక డేటా ఆధారంగా తదుపరి మార్పులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

## ప్రధాని మోదీకి ఒమన్

# అత్యున్నత పురస్కారం..

సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (CEPA) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు.భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## ఎన్‌కౌంటర్‌లో

# ముగ్గురు

## మావోయిస్టులు మృతి

మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ కొనసాగుతుంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది అని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ గురువారం మీడియాకు వెల్లడించారు. తాజా మృతులతో ఈ ఏడాదిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 284 మంది మావోయిస్టులు చనిపోయారు. బస్తర్ డివిజన్, బీజాపూర్, దంతేవాడ సహా ఏడు జిల్లాల్లో 255 మంది మృతి చెందారు. మరో 27 మంది రారుపూర్ డివిజన్‌లోని గరియాబంద్ జిల్లాలో, దుర్గ్ డివిజన్‌లోని మోహ్లా - మన్‌పూర్- అంబాఘర్ చౌకి జిల్లాలో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు.

## ఢిల్లీకి ముఖ్యమంత్రి

# చంద్రబాబు



కార్యక్రమాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. తిరిగి రాత్రి అమరావతి చేరుకుంటారు. శనివారం అనకాపల్లి జిల్లాలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఏపీలో జనాభా

# సంక్షోభం...

ఒకప్పుడు కుటుంబ నియంత్రణకు పెద్దపీట వేసిన తాము, ఇప్పుడు జనాభాను పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. "అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యనే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నాం. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి ఉండాలి," అని సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం వినూత్న ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో 'ఫెర్టిలిటీ కాలేజీలు' ఏర్పాటు చేయనున్నట్లు గౌర్ తెలిపారు. వీటి ద్వారా సంతానలేని దంపతులకు ప్రభుత్వ సహాయంతో ఐవీఎఫ్ చికిత్స అందించి, జనాభా సుస్థిరతకు దోహదపడతామన్నారు. దీంతో పాటు మహిళల ఉపాధిని ప్రోత్సహించేందుకు కార్యాలయాల్లో తప్పనిసరిగా క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని 31 శాతం నుంచి 59 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, డిసెంబరు 19, 2025




## సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు..

### బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ప్రకటించిన ఎకనామిక్ టైమ్స్




అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్య మంత్రి నారా చంద్రబాబును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధా నాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షి స్తున్నందుకు గానూ...బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు.ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తల తో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భర్తీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవి శెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి, టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు.జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది.

ఈ అవార్డును గతంలో కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్ (2024), ఎస్. జైశంకర్ (2023), నిర్మలా సీతారామన్ (2021), మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడణవిస్ (2019), కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ (2017), పీయూష్ గోయల్ (2015) వంటి వారు అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రి వర్గ సహచ రులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంకు ప్రతిష్టాత్మక 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు రావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

### కలెక్టర్ కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపిన మంత్రి



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రతిష్టాత్మక 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు రావ డంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి సీఎం చంద్రబాబు నాయుడును వరించడం గర్వంగా ఉందని పేర్కొంటూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబునాయుడుకు నేరుగా అభినందనలు తెలిపారు. సీబీఎన్ బ్రాండ్ తో ఏపీలో పెట్టు బడులు వెల్లువలా వస్తున్నాయని పేర్కొ న్నారు. విజన్ 2047 కి అనుగుణంగా ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకొని, స్నేహపూర్వక వ్యాపార అనుకూల విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, భారీ ఇన్సెంటివ్ లు తదితర పారిశ్రామిక సంస్కరణలతో అవార్డు దక్కిందని తెలిపారు. ఏపీపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతోందనడానికి వెల్లువలా వస్తున్న పెట్టుబడులే నిదర్శనమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సిబిఎన్ నాయకత్వం,అధునాతన సాంకేతికత ను అనుసంధానం చేస్తూ ప్రవేశ పెట్టిన పాలనా సంస్కరణలు కీలకంగా మారాయని వివరించారు. ప్రాజెక్టు మీది..భరోసా మాది.. ఏపీలో పెట్టుబడి పెట్టి మీరు ప్రారంభించే ప్రాజెక్టులను ప్రభుత్వానివిగా భావిస్తామన్న మాట ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపిందని, ఈ క్రమంలో ఏపీలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందన్నారు. గత కొద్ది నెలల్లోనే రాష్ట్రానికి లక్షలాది కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంలో ఆయన చూపిన చొరవను జ్యూరీ గుర్తించడం గర్వంగా ఉందన్నారు. కేంద్రం సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో, అవిశ్రాంత కృషితో పర్యాటకభివృద్ధి సైతం పరుగులు పెడుతోందని, వేలాది కోట్ల పెట్టుబడులు రావడం వెనుక కూటమి ప్రభుత్వ కృషిని మంత్రి దుర్గేష్ వివరించారు. వినూత్న సంస్కరణలు, విప్లవాత్మక ఆలోచనలతో ఏపీని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న విజనరీ లీడర్ కు ఈ అవార్డు దక్కడం యావత్ తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఈ అవార్డుకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ కాన్ఫరెన్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఒకే పాఠశాల నుండి 13 మంది ఎంపిక

### అభినందించిన సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

### విజయవాడ కేబీసీ బాయ్స్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులతో ఎన్టీఆర్ జిల్లా డీఈవో చంద్రకళ

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

జాతీయ స్థాయి అండర్- 14 & 17 హ్యాండ్ బాల్ (బాలికలు), అండర్ - 17 నెట్ బాల్ (బాలురు & బాలికలు), అండర్- 19 నెట్ బాల్ (బాలురు) పోటీలకు ఒకే పాఠశాల నుండి 13 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. ఎంపికైన విద్యార్థులు విజయవాడలోని పటమట కేబీసీ బాయ్స్ హైస్కూలుకు చెందినవారు. మంగళవారం సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో ఎస్పీడీ బి.శ్రీనివాసరావుని ఎన్టీఆర్ జిల్లా డీఈవో ఎల్.చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీడీ క్రీడాకారులను అభినందిస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కనబరచాలని, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎన్ సత్యనారాయణ, పాఠశాల పీడీ, ఎస్జీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. దుర్గారావు పాల్గొన్నారు.* రాజస్థాన్ రాష్ట్రం బార్మర్ వేదికగా అండర్ - 17 నెట్ బాల్ బాలురు పోటీలు జనవరి 8 నుండి 12 వరకు టోర్నమెంట్ జరగనుంది. * గుజరాత్ రాష్ట్రం సోమనాథ్ వేదికగా జనవరి 16 నుండి 23 వరకు జాతీయ స్థాయి అండర్- 17 హ్యాండ్ బాల్ (బాలికలు) పోటీలు జరుగుతాయి. * అండర్- 17 నెట్ బాల్ (బాలికల) పోటీలు ఫిబ్రవరిలో మహారాష్ట్ర లో జరగనున్నాయి. U -17 నెట్బాల్ బాలురు క్రీడాకారులు జనవరి 6న విజయవాడ నుండి బయలుదేరుతారు. విద్యార్థులకు ప్రయాణం, వసతి వంటి విషయాల్లో జాగ్రత్తలు వహించాలని ఎస్పీడీ సూచించారు. అండర్- 17 హ్యాండ్ బాల్ (బాలికలు) పి. సఫియా ( నైన్త్ ఏ సెక్షన్) ఎస్. లేపాక్షి ( నైన్త్ బి) షేక్ .బుశ్రా ( టెన్త్ ఈ) జి.లక్ష్మి ( టెన్త్ సీ)అండర్ - 14 హ్యాండ్ బాల్ (బాలికలు & బాలురు) వి. అఖిల ( ఎయిత్ ఈ ) వి.నిహారిక ( నైన్త్ ఏ) బి.జాహ్నవి ( నైన్త్ ఎఫ్) పి. యశ్వంత్ ( సెవెంత్ డి)అండర్ - 17 నెట్ బాల్ (బాలురు & బాలికలు) ఎల్. జశ్వంత్ ( నైన్త్ ఏ) జి. రాము ( టెన్త్ సీ) ఈ. షర్మిల( టెన్ సీ) సీ.హెచ్. శ్రావణి ( టెన్త్ సి ) *అండర్- 19 నెట్ బాల్ (బాలురు) ఎస్. నాగశ్రీ చైతన్యరాజు ( టెన్త్ సి ) జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు . ఎన్టీఆర్ జిల్లా డీఈవో ఎల్.చంద్రకళ.



## కమిటీ సభ్యులే పార్టీకి మూలస్తంభాలు

### జరగబోయే ఎన్నికల్లో కమిటీల సత్తా ఏమిటో చాటుదాం

### వైకాపా పార్టీ బలోపేతమే చేయడమే మన కర్తవ్యం

### 4వవార్డులో వారి జనసంద్రంలో అనుబంధ విభాగ కమిటీల సమావేశం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు, సీయోను పురములో అనుబంధ విభాగాల కోర్ కమిటీ సమావేశాన్ని పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, చంద్రమౌళి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కమిటీ సభ్యులే పార్టీకి మూల స్తంభాలు అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కమిటీ సభ్యుల సత్తా ఏమిటో చాటి చూపుదామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఒకటి చెప్పి ఎన్నికల తరువాత వాటిని విస్మరించడం జరుగుతుందన్నా రు. వైకాపా పార్టీ బలోపేతం చేయడం మన కర్తవ్యమన్నారు. 2029లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయంజరుగుతుందన్నారు.వైసిపి పట్టణ అను బంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబో యే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.ప్రభుత్వ వైఫల్యాల ను వార్డులోని ప్రజలకు వివరించాలన్నారు. జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. పదవులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ రామకృష్ణ, ఈశ్వరయ్య, గండి , కులయప్ప , పార్నపల్లె కిరణ్ ,యోహన్, కుమార్ ,హరి, నాగరా జు, తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు , మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ వైద్యనాథ్

### - ఘనంగా సన్మానించిన బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర



ప్రజాభూమి, వేంపల్లి

స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పని చేస్తున్న వేమవరం వైద్యనాథ్ ను ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు అ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయిరెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా గురువారం బిఎన్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వేమవరం వైద్యనాథ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బిఎన్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర మాట్లాడుతూ డాక్టర్ వైద్యనాథ్ వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందడం జరిగిందని చెప్పారు. అలాంటి వ్యక్తి ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం సంతోషదాయకమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చేసి ప్రజలకు చైతన్య వంతులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్ ఆర్ డ్రైవింగ్ కళాశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారి కె.రాజశ్రీ



పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంలోని ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి ( సహాయ వ్యవసాయ సంచాలకులు.(రే) కె. రాజశ్రీ గురువారము తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంటర్నేల్ స్వార్డ్ అధికారి కె.రాజశ్రీ సహాయ వ్యవసాయ సంచాలకులు (రె ) మాట్లాడుతూగిద్దలూరు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వ లను, స్టాక్ రెజిస్టర్స్ లను, స్టాక్ బోర్డ్స్ లను,బిల్లు బుక్స్ లను పరిశీలించి లైసెన్స్ నందు'ఓ 'పారా లు లైసెన్స్ నందు పొందుపరచని38.950 మెట్రిక్ టన్నుల ఎరువులను వాటి విలువ రూ:9,20,778/-గల ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు, దోర్నాల మండలంలోని శ్రీ శ్రీ గురు సాయి ట్రేడర్స్ నందు 22.400 మెట్రిక్ టన్నుల ఎరువులు విలువ,రూ :6,65,050/-శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ నందు 8,100 మెట్రిక్ టన్నుల ఎరువుల విలువ రూ :93150/-కోరమండల్ ఇంటర్నేష నల్ లిమిటెడ్ దుకాణం నందు 8.450 మెట్రిక్ టన్నుల ఎరువుల విలువ రూ1,62,578/- ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది,అలాగే ఎం ఆర్ పి ధరలకు మాత్రమే ఎరువులు అమ్మకాలు చేయాలనీ,రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు.ఈ తనిఖీ లోదోర్నాల మండల వ్యవసాయ అధికారిడి.జవహర్ లాల్ నాయక్,గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి వై.విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకతతో పాటు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడానికి మనమిత్ర సేవలు ఉపయోగపడుతాయి

### జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ

ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు.ప్రతి ఎఫ్ ఐ ఆర్ నమోదు అనంతరం ఫిర్యాదు దారులు తమ ఎఫ్ ఐ ఆర్ ప్రతిని పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎఫ్ ఐ ఆర్ డౌన్‌లోడ్ విధానం గూర్చి తెలుపుతూ ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసి వాట్సాప్‌లో హాయ్ పంపాలి. మెనూ నుండి పోలీస్ సర్వీసెస్ డౌన్లోడ్ ఎఫ్ ఐ ఆర్ ఎంపిక చేసుకోవాలన్నారు. అవసరమైన వివరాలను నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ ప్రతిని వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సేవల ద్వారా ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు, పోలీస్ సేవల్లో మరింత పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఈ సేవపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కోరారు.

## జగనన్న పిలుపుమేరకు గవర్నర్ ఇంటికి సైదాబి వలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఎంపీటీసీ షేక్. సైదాబీ వలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ 500 మందితోమాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జోగి రమేష్ తనయుడు జోగి రాజీ ఆదే శాల మేరకుమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్‌సీపీ చేప ట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగం గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి గవర్నర్ బేటీ అయ్యి ప్రజలు చేసిన సంతకాల పత్రా లను అందించనున్నారుజగన్మోహన్ రెడ్డి స్వాగతం పలకడానికి సర్పంచ్, ఎంపీటీసీలు, షేక్ ఇమామ్ హోలీ, పైడపాడు సర్పంచ్ సీతారామయ్య, ఉపసర్పంచి వెంకటరామయ్య, శీను, 24 పౌండేషన్ వెన్నపాల రంగారావు, శేఖర్ రంజాన్, షేక్ మౌలాలి, షేక్ కాలేషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద దోర్నాల మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



పెద్ద దోర్నాల, ప్రజాభూమి

పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల గురువారంస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర నమూనాలను ప్రదర్శన కు తీసుకువచ్చితమ ప్రతిభను ప్రదర్శిం చారు. ఉదయం9:30 గంటలకు మండల విద్యా శాఖాధికారి బి.మస్తాన్ నాయక్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యాంప్రసన్న తాంజలి, రామచంద్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మహంతు నాయక్,ఇతర ఉపాధ్యా య బృందం కలిసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.విద్యార్థులు మొత్తంఏడు ఉప అంశాలపై ప్రాజె క్టులను ప్రదర్శించారు. ఉదయం అన్ని ప్రదర్శనలు విద్యార్థుల సందర్శనకు ఏర్పాటు చేయగా, మధ్యాహ్నం న్యాయ నిర్ణేతలు ప్రాజెక్టులను ప్రత్యేకంగా పరిశీలించారు.న్యాయ నిర్ణేతలుగాఎం. వర్ధన్,సి.హెచ్. కాశీరాములు,జి. శ్యాంసుందర్,కోటపాటి శ్రీనివాసులు వ్యవహరించారు.ప్రతి విద్యార్థి ప్రాజెక్టు వివరాలు సవివరంగాతెలుసుకొని విజేతలను ఎంపిక చేశారు. సా యంత్రం 4గంటలకు జరిగిన ముగింపు సభలో విజేతలకు సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు.మొత్తంఏడు ఉపాంశాల పేరిట ప్రథమ, ద్వితీయస్థానాల్లోనిలిచిన 14మంది విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ప్రథమ స్థానంలోనిలిచిన ఏడుగురు విద్యార్థులు రేపు,డిసెంబర్19న ఒంగోలులో నిర్వహించనున్న జిల్లా స్థాయివిద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనను న్నారు.విజేతల వివరాలుప్రభుత్వ ఉన్నత పాఠశాల, పి.నవీన్‌ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాల ఎం.నాగచైతన్య వై.చెర్లో పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏ. జస్మితప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్ద దోర్నాల సయ్యద్ సాదియా,కె.వర్షశ్రీరామచంద్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి.సరితచిన్న దోర్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె.గోపీనాథ్ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్ద దోర్నాల పి.కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన అయిన ముక్కల గ్రామ యువకుడు

### గర్వంగా నిలిచిన వై.లింగారెడ్డి తనయుడు



పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా. పెద్దదోర్నాల మండలం అయిన ముక్కల గ్రామానికి చెందిన య క్కంటి. లింగారెడ్డి ధర్మపత్నిపద్మ దంపతుల కుమారుడు యక్కంటి నాగేందర్ రెడ్డి ప్రతిష్టాత్మక విద్యా ఘనతను సాధించారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లోఉన్న కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీలోజంతు శాస్త్రవిభాగానికి సంబంధించిన జంతు గైనకాలజీ,ప్రసూతి శాస్త్రం(అనిమల్ గ్యానాకలజీ అండ్ అబ్సటేట్రిక్స్)విభాగంలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ (పీహెచ్డీ) డిగ్రీని విజయవంతంగా పొందారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ఉన్నత విద్యలో ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో అభినందనీయమని గ్రామ స్తులు అభిప్రాయ పడ్డారు. యక్కంటి నాగేందర్ రెడ్డి సాధించిన ఈ డాక్టరేట్ విద్యారం గంలో గ్రామా నికి గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. యక్కంటి.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మాతల్లిదండ్రుల కృషితో,ప్రేమానురాగాలతో (పీహెచ్డి)పీజీ చేసినాను అన్నారు.విద్యాభ్యాసం గ్రామ యువతకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,మిత్రులు, శ్రేయోభిలాషులు యక్కంటి.నాగేందర్ రెడ్డికి ప్రత్యేకంగాఅభినందనలు తెలుపుతూ,భవిష్యత్తులో మరిన్నిఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు,బంధువులు స్నేహితులు ఆకాంక్షించారు.




## ప్రేమ సాయి దివ్య మందిరంలో అన్న ప్రసాద ఆలయ నిర్మాణానికి రూ 51,116/విరాళం

పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో నిర్మాణం జరుగుతున్న అన్నప్రసాద్ ఆలయానికిరూ 51,116/రూపాయలను దోర్నాల వాస్తవ్యులు పెరుమళ్ళ యోగి వెంకటనారాయణ దంపతులకుమారుడు పెరుమళ్ళ శ్రీకాంత్ ధర్మపత్ని శ్రావణి దంపతులు విరాళంగా గురువారం సమర్పించారు. ఈ సందర్భంగాదోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరం ప్రెసిడెంట్ మేడా.



లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రేమ సాయి దివ్య మందిరంలోనిర్మాణం జరుగుతున్న అన్న ప్రసాద్ ఆలయానికి దోర్నాల వాస్తవ్యులు పెరుమళ్ళ యోగి వెంకటనారాయణ దంపతుల కుమారుడు శ్రీకాంత్ ధర్మపత్ని శ్రావణి దంపతులురూ 51,116/ విరాళంగా సమర్పించారన్నారు.వీరి కుటుంబాన్ని ఎల్లవేళలా బాబా కాపాడాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మేడా.లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి ఓ ంటేరు వెంకటరమణ ట్రెజరర్ పెరుమళ్ళ రామారావు బొచ్చు. మల్లికార్జున వీరారెడ్డి ఎన్ నారాయణ ఎన్ రవికుమార్ పర్చూరి శ్రీను కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 19, డిసెంబర్ 2025

# మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్‌లో 'మెడ్‌పాస్' ప్రారంభం

- బ్రోచర్ ను ఆవిష్కరించిన ఆర్డీవో దాసిరాజు, చాంబర్ అధ్యక్షులు, వైద్య బృందం
- "కుటుంబ ఆరోగ్యానికి ఖర్చుల భయం లేకుండా కొత్త దారి"



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రజలు హాసుపత్రికి వెళ్లడానికి భయపడే ప్రధాన కారణం వైద్య ఖర్చుల భయం. ఈ సమస్య కారణంగా అనేక కుటుంబాలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకైనా చికిత్సను వాయిదా వేస్తున్న పరిస్థితి ఉందని, ఈ సమస్యకు పరిష్కారంగా మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సంస్థ 'మెడ్‌పాస్' అనే కుటుంబ ఆరోగ్య మెంబర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం శుభపరిణామమని నర్సాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. గురువారం పాలకొల్లు- పూలపల్లి రోడ్డులో ఉన్నటువంటి మేడ్ యునైటెడ్ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్డిఓ దాసిరాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడ్‌పాస్ ద్వారా ఒక కుటుంబం మొత్తం అపరిమిత ఓ.పి కన్సల్టేషన్లు మరియు డాక్టర్ సూచనతో ఉచిత దయగ్నస్టిక్, ల్యాబ్ పరీక్షలు పొందేలా ఈ మెంబర్‌షిప్‌కు సంవత్సరానికి కేవలం రూ.999 మాత్రమే చెల్లించే విధంగా, ప్రస్తుతం ఈ సేవలు పాలకొల్లు ప్రాంతంలో అందుబాటులోకి తీసుకురావడం అభివృద్ధినిమన్నారు. దీనికి సంబంధించిన బ్రోచరును వైద్య బృందం సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవి వర్మ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా ఖర్చుల భయంతో ఆసుపత్రికి రావడం ఆలస్యం చేస్తున్నారని, ఆ భయాన్ని తొలగించి, ప్రజలు ముందుగానే చికిత్స తీసుకునేలా చేయడమే మా ఉద్దేశ్యమని తెలిపారు. మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సీఈవో పి ఎస్ కె వర్మ మాట్లాడుతూ మెడ్ పాస్ వల్ల కలిగే లాభాలను, చికిత్సల వివరాలను తెలియజేశారు. మేడపాస్ కార్డు తో ఏడాది పాటు ఇద్దరు 21సం. లోపు పిల్లలకు, భార్య, భర్తకు కన్సులటేషన్ ఉచిత మని, కొన్ని టెస్ట్‌లు ఉచిత మని, 20%మందుల పై తగ్గింపు రాయితీలు ఉంటాయి అని తెలిపారు.మా లక్ష్యం కేవలం చికిత్స చేయడమే మాత్రమే కాదని, సమస్య రావడానికి ముందే దాన్ని గుర్తించి ఆపడమని, ప్రివెంటివ్ కేర్‌కు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఆరోగ్య ఖర్చులు ఎప్పటికీ తగ్గవని, మెడ్‌పాస్ ద్వారా ప్రజలకు ఖర్చు భయం లేకుండా ముందస్తు చెక్‌అప్స్ చేయించుకునే అలవాటు పెంచుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఆరోగ్యం విలాసం కాదని, ప్రతి కుటుంబానికి అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డాక్టర్ ప్యానెల్ చర్చలో, అవసరం లేని పరీక్షలపై ప్రజల్లో ఉన్న అపోహలను డాక్టర్లు నివృత్తి చేస్తూ, ముందస్తు నిర్ధారణ, స్పష్టమైన వైద్య నిర్ణయాలు, మరియు ప్రివెంటివ్ కేర్ వల్ల ఆరోగ్య ఫలితాలు మెరుగవుతాయని వివరించారు. మెడ్‌పాస్ అనేది కేవలం ఒక ఆఫర్ కాదని, ప్రజలకు నమ్మకం కలిగించే దీర్ఘకాలికంగా ఆరోగ్యాన్ని కాపాడే ప్రివెంటివ్ కేర్ ఆధారిత వైద్య వాగ్దానం అని మెడ్యూనైటెడ్ హాస్పిటల్స్ వైద్య బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హృదయమోహన్, డాక్టర్ అనుపమ, డాక్టర్ కావ్య, డాక్టర్ కుసుమ, డాక్టర్ అహ్మద్, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ రాజు, సీఈవో కళ్యాణ్ వర్మ, సి ఓ ఓ డాక్టర్ అశ్విన్, సి బి ఓ విజయ్, వైస్ ప్రెసిడెంట్లు వంశీ, రవి కిరణ్, క్లస్టర్ మేనేజర్ వేగేశ్న గౌతమ్ రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షులు రామరాజును కలిసిన టిడిపి నాయకులు సత్యనారాయణ రాజు, అంజిబాబు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షునిగా నియమితులైన ఎంఎస్ ఎంఈ చైర్మన్ మంతెన రామరాజును పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు సత్యనారాయణ రాజు, ఎలమంచిలి మండలం తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రామాంజనేయులు (అంజిబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామరాజుకు అభినందనలు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధిత చిన్నారికి

## వైద్యశాఖ చిరుద్యోగి ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

చలి కాగుతూ అగ్ని ప్రమాదానికి గురైన బాధిత చిన్నారికి హెల్త్ అసిస్టెంట్ ఆర్థిక సహాయం అందించారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బుట్టాయగూడెం మండలం అంతర్వేది గూడెం కు చెందిన రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి కొమరం తన్వి(8) ఆదివారం చలి మంట దగ్గర అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో తన్వి శరీరంలో చాలా భాగం తీవ్ర గాయాల పాలయ్యింది. బాధితురాలు తన్విని తండ్రి పుల్లారావు జంగారెడ్డిగూడెం సాయిస్ఫూర్తి హాస్పిటల్ లో వైద్య నిమిత్తం చేర్పించారు. వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్న పుల్లారావుకు తన్వికి వైద్యం చేయించడం భారంగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఈ సమాచారం తెలుసుకున్న పలువురు తన్వి చికిత్సకు సహాయం సహాయం అందిస్తున్నారు. ఈ క్రమంలో జీలుగుమిల్లి మండలం ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుడు, హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ రూ. 5000 తోపాటు స్నేహితుల ద్వారా సేకరించిన రూ.10000 మొత్తం 15 వేల రూపాయలను చిన్నారి తన్ని వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రిలో బుధవారం బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తన్వి వైద్య చికిత్సకు ఆర్థికంగా తోడ్పడవలసిందిగా పిలుపునిచ్చారు.

ఆపన్నులకు సహాయం చేయగలగడం

## భగవంతుడు మనకు ఇచ్చిన మంచి అవకాశం

- వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆపన్నులకు సహాయం చేయగలగడం భగవంతుడు మనకు ఇచ్చిన మంచి అవకాశం అని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. గురువారం ఉదయం పాలకొల్లు కొత్త కుళాయి చెరువు వద్ద వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున మేడపాడు గ్రామానికి చెందిన వృద్ధురాలు గంధం జయ కు 8 వేల రూపాయల విలువైన వినికిడి యంత్రం మరియు పాలకొల్లు పట్టణం 23 వ వార్డు కు చెందిన గుండె మరియు లివర్ వ్యాధి తో బాధపడుతున్న షేక్ బాబుకు గుంటూరు జనరల్ హాస్పిటల్ కు వెళ్ళి వైద్యం చేయించుకునే నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, పూర్వ గవర్నర్ ఆకి రామకృష్ణ ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో శ్రీధనుర్మాస వ్రత మహోత్సవములు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో డిశంబర్ 16నుంచి జనవరి14వరకు శ్రీధనుర్మాసవ్రతమహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.దీనిలో భాగంగా మూడవ రోజున ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి వారు శ్రీస్వామివారిని త్రివిక్రమునిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు, మల్లవోలు సురేష్, మైగాపుల పద్మజ, గోనేటి నాగలీల, కాసాని శశిరేఖ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మామిడి బాబు, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## మానవతా ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట




కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు పట్ల అవగాహన మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులు మరియు మానవత ఎడిటోరియల్ బోర్డు చైర్మన్ రామిశెట్టి గంగాధర్ వివరించారు. విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు మరియు పెద్దలపట్ల గౌరవం అలాగే విద్యార్థులు ఇష్టమైన కోర్సులు ఎంచుకొని తమ కెరియర్ లో ముందుకు సాగాలని చెప్పారు . అలాగే టెన్త్ క్లాస్ స్టూడెంట్స్‌కు ఈవినింగ్ ప్రైవేట్ క్లాసులు పెడుతున్న సందర్భంగా విద్యార్థులకు హెల్దీ స్నాక్స్ 20 రోజులకు సరిపడగా ఇవ్వటమైనది. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు నెక్కలపూడి సురేష్ బాబు, ప్రెసిడెంట్ పావులూరు గాంధీ, గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్ రావు, సొసైటీ అధ్యక్షులు శివమణి, మానవతా ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం. పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు పట్ల అవగాహన మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులు మానవతా ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం.మండలం వేగివాడ గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు పట్ల అవగాహన మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులు మానవతా ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం.

పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు పట్ల అవగాహన మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులు డాక్టర్ దుర్గ , సుకన్య మరియు మానవత ఎడిటోరియల్ బోర్డు చైర్మన్ రామిశెట్టి గంగాధర్ చెప్పడం జరిగింది. విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు మరియు పెద్దలపట్ల గౌరవం అలాగే విద్యార్థులు ఇష్టమైన కోర్సులు ఎంచుకొని తమ కెరియర్ లో ముందుకు సాగాలని చెప్పడం జరిగింది. అలాగే టెన్త్ క్లాస్ స్టూడెంట్స్‌కు ఈవినింగ్ ప్రైవేట్ క్లాసులు పెడుతున్న సందర్భంగా విద్యార్థులకు హెల్దీ స్నాక్స్ అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం అయింది. . ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ పావులూరు గాంధీ, మానవత చైర్మన్ గంగాధర్ ప్రసాద్, మనవాత కమిటీ సభ్యురాలు బొంతు సౌజన్య,విలేజ్ కన్వీనర్ జాదం నరేష్,గుళ్ళ రాంబాబు మరియు ప్రధానోపాధ్యాయులు సర్వేశ్రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమొంటోళ్లు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించినట్లు కే సంతోష్ చెప్పారు. ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో కల్లచెరువు గ్రామం, కామవరపుకోట మండలం నందు కోకో పంట లో క్వాలిటీ బీన్స్ తయారీ కోసం పాటించాల్సిన నాన్యత ప్రమాణలా పై రైతులకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు.ఈ నాణ్యత ప్రమాణాలు పాటించేందుకు కావాల్సిన ప్లాస్టిక్ క్రాట్స్, హెచ్డీపే షీట్స్, చెక్క పెట్టెలు, చెక్క ప్లాట్ఫార్మ్ ను ఉద్యాన శాఖ వారు మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్స్ పథకం ద్వారా రైతులకు రాయితో లో అందిస్తున్నారు. అదే విధంగా ప్యాకేహౌజ్ మరియు సోలార్ డ్రయర్స్‌కు రాయితీ ని కల్పిస్తున్నారు. కావాల్సిన రైతులు గ్రామం లోని రైతు సేవ కేంద్ర సిబ్బంది ని కలిసి మీ వివరాలు అందజేసి ఈ పథకంను సద్వినియోగం చేసుకొని ప్రతి రైతు క్వాలిటీ కోకో బీన్స్ ను తయారు చేసుకోవాల్సినదిగా కోరారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన సహాయ సంచాలకులు, కే. సంతోష్, మండలం ఉద్యాన అధికారి ఎం. రత్నమాల, మండ్లెజ్ ఎగ్జిక్యూటివ్ రెహ్మాన్, గ్రామ ఉద్యాన సహాయకులు, అభ్యుదయ రైతులు పాల్గొని వారి యొక్క సలహాలు సూచనలు అందజేశారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షులు చంటిని కలిసిన నియోజకవర్గ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి) ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం వారి వెంట రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, బుట్టాయగూడెం మండల పార్టీ మొగపర్తి సోంబాబు, జీలుగుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ ), మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, సొసైటీ అధ్యక్షులు మునకాని రాంబాబు,పూడి వెంకట్రావు, కొనతల ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల వినోద్ నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, పోలవరం తెలుగుయువత అధ్యక్షులు పి వి సత్యనారాయణ,గుడెల్లి లక్ష్మీనారాయణ,నల్ల రాంబాబు, జల్లేపల్లి పెద్దబ్బులు, జల్లేపల్లి నరసింహారావు, రెల్లి కొండబాబు, పోలవరం టౌన్ పార్టీ అధ్యక్షులు పోతుల శ్రీను,కొండపల్లి రవి,పూడి శ్రీనివాస్,జారం రామకృష్ణ రాచన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పొలమేలు శివాజీ,యూనిట్ ఇంచార్జ్ గద్దె సుబ్రహ్మణ్యం, నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు చాప రవి,యూనిట్ ఇంచార్జ్ ఉండవల్లి కిరణ్, సొసైటీ డైరెక్టర్ వెలగల అజయ్, పైడిమాలపైడిమల కృష్ణ,మరీదు పండు,గార్లు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా వికాస్ కేంద్రాన్ని పరిశీలించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గం లో కోట రామచంద్రాపురం గ్రామం నందు క్రీడా వికాస కేంద్రాన్ని అలాగే జీలుగుమల్లిలోని క్రీడా వికాస కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆదేశాలతో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సందర్శించారు. రానున్న రోజులలో ఏజెన్సీ ప్రాంతంలోని క్రీడా ప్రాంగణాలు దీని దినాభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు నిర్లక్ష్యంతో స్పోర్ట్స్ అకాడమీలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు హెచ్చించిన నిరుపయోగంగా పడిపోయాయని మన్నారు. త్వరలోనే వీటన్నిటికీ మోక్షం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టెలికాం డైరెక్టర్ షేక్. సుభాని, ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ అజీజ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఇంజనీర్స్ ప్రశాంత్, అనిల్, కూటమి నాయకులు ఉప్పాటి వెంకట్రావు, రాజు, చిన్న బాబు, కొవ్వాసు. శీను, పోతరాజు. నరేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ

-పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు, ముఖ్యంగా పోషకాహార లోపం తగ్గించడాన్ని లక్ష్యంగా చేసుకుని 5జి స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు స్వయంగా 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఫీల్డ్ స్థాయిలో నివేదికలను వేగంగా పంపించగలరని, పోషన్ ట్రాకర్ మరియు డిజిటల్ సమర్ యాప్‌ల సహాయంతో పిల్లల ఆరోగ్య సమాచారం, పోషకాహార స్థితిని సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని అన్నారు. దీంతో కార్యకర్తల పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు అందే సేవల నాణ్యత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట



బాల్య వివాహాలు అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ మోహన్ రావు అన్నారు.బాల్య వివాహ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా వీరిశెట్టి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు బాల్య వివాహాలు నిర్మలనపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రలోభాలకు ఆకర్షణలకులోనై జీవితాలు పాడు చేసుకోవద్దని ఉన్నతమైన చదువులు చదువుకుని జీవితాలను మంచి బాటలు వేసుకోవాలని దానికి ఈ వయసులోనే మంచి లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి సూచించారు. తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల శారీరకంగా మానసికంగా జరిగి తీవ్ర పరిణామాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమ, హై స్కూల్ హెచ్ఎం నోడల్ టీచర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్ వీర కుమారి, బి వి ఎల్ మంగాదేవి,ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛను

# నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు

- రూ.3,050 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి
- పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శంకుస్థాపన
- అధునాతన సాంకేతికతతో గోదావరి జలాలు శుద్ధి చేసి ఇంటింటికీ త్రాగునీరు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం
- తద్వారా తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని 67.82 లక్షల మంది ప్రజలకు లబ్ధి
- రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పుగోదావరి, రూ.1,400 కోట్లతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ప్రజల త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం
- జల్ జీవ న్ మిషన్ నిధులతో రెండు దశల్లో నిర్మాణ పనుల పూర్తికి ప్రణాళిక
- 2 ఏళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తికి చర్యలు
- పెరవలిలోని ఎన్ హెచ్ 216 దగ్గర ఆర్ కే రైస్ మిల్ సమీపంలో భారీ ఎత్తున శంకుస్థాపన కార్యక్రమం
- రండి..కదలిరండి.. కదనోత్సాహంతో ముందుకు రండి.. ఉప ముఖ్యమంత్రి పర్యటనను దిగ్విజయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం వేస్తోన్న కీలక అడుగుకు శుభ ముహూర్తం ఖరారైంది. రూ.3,050 కోట్లతో చేపట్టే వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు డిసెంబర్ 20న పెరవలిలోని ఎన్ హెచ్ 216ఏ దగ్గర ఆర్ కే రైస్ మిస్ సమీపంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అధునాతన సాంకేతికతతో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ధవళేశ్వరం, బొబ్బర్లంక, వేమగిరి సమీపంలో నుండి గోదావరి జలాలు శుద్ధి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని 67.82 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరనుంది. అందులో భాగంగా రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పుగోదావరిలోని కాకినాడ, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, ఈస్ట్ గోదావరిలోని 11 నియోజకవర్గాలు, 32 మండలాల్లోని 39.64 లక్షల మంది ప్రజలకు, రూ.1,400 కోట్లతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, పశ్చిమగోదావరి, ఈస్ట్ గోదావరి (కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాలు) 12 నియోజకవర్గాలు, 34 మండలాల్లోని 28.18 లక్షల ప్రజలకు త్రాగు నీరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. జల్ జీన్ మిషన్ నిధులతో రెండు దశల్లో నిర్మాణ పనుల పూర్తికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో 2 ఏళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనుల పూర్తికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. గోదావరి డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పు నీరుగా మారడం, కలుషితం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాజెక్ట్ ను సకాలంలో పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపనుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసన సభ్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అంతేగాక ధవళేశ్వరం వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించి గ్రావిటీ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నీటిని శుద్ధి చేసి పైప్ లైన్ల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నామన్నారు. ఇన్నేళ్లుగా అఖండ గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ గోదావరి వాసులకు త్రాగునీరు సమస్య వెంటాడేదని, కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ చొరవతో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు పర్యటనకు తొలిసారిగా విచ్చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఘనస్వాగతం పలకాలని, కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను దిగ్విజయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం**




దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య తీరు కల్యాణ మహోత్సవాలు శాఖల సమన్వయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవాల నిర్వహణపై రెండో ధపా సమీక్ష సమావేశం జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించి ఉత్సవాలు నిర్వహణకు సంబంధించి (ప్లాన్ ఆఫ్ యాక్షన్) కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది కన్నా 20 శాతం భక్తులు తాకిడి పెరగనున్న దని ఆ స్థాయిలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పటిష్టం గావించాలని ఆమె ఆదేశించారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి శ్రీ స్వామివారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవాలను తిలకించేందుకు తండోపతండాలుగా స్వామివారి భక్తులు తరలి రానున్నట్లు వెల్లడించారు జిల్లా యంత్రాంగం ఉత్సవాలు స్థల పరిశీలన అనంతరం ఏర్పాట్లపై నిర్దిష్టమైన అవగాహన ఏర్పడి ఆ సమయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత రానున్నదన్నారు. భక్తుల క్యూలైన్లు స్నాన ఘట్టాలు లైటింగ్ ఏర్పాట్లు ఎల్ఈడి స్క్రీన్లు దేవాలయం లోపల భక్తుల సౌకర్యాలు ఆరుబయట శ్రీ స్వామివారి కళ్యాణం తిలకించేందుకు ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. టిక్కెట్ల ధర నిర్ణయం లడ్డు ప్రసాదాలు పంపిణీ అంశా లను మరింత స్పష్టతతో నిర్వహించాలని సూచించారు. పంపిణీ విషయంలో అవకతవకలు జరిగినట్లయితే భక్తుల మనోభా వాలు దెబ్బతింటాయని ఆమె స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ సమీపంలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి బస్సుల రాకపోకలకు వేరువేరు మార్గాలను గతంలో మాదిరిగా నిర్దేశించాలన్నారు. ఆర్టీసీ వారు నిర్దేశిత పరిమితితో బస్సులను నడపాలని సూచించారు. డిపిఓ పారిశుద్ధ్య ఏర్పాట్లు ఆర్డబ్ల్యూఎస్ వారు త్రాగు నీటి సరఫరా ఏర్పాట్లు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఇంజనీర్లు రోడ్ల మరమ్మత్తులు లైటింగ్ ఏర్పాట్లు బారికేడింగ్ ఏర్పాట్లు తాత్కాలిక షెడ్లు దుస్తులు మార్చుకునే చెట్లు చక్రస్నానం దగ్గర ఏర్పాట్లు వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్దేశిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు అత్యవసర మందులుతో సహా ఏర్పాటు చేయడానికి ఏపీ ఈపీడీ సీఎల్ వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు మత్స్యశాఖ డ్రెస్ కోడ్ తో గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లతో నాలుగు బోట్లు ఏర్పాటుకు ప్లాన్ అఫ్ యాక్షన్ రూపొందించాల న్నారు. ఎక్సైజ్ విభాగం వారు ఉత్సవాలలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు నిర్వహించకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక విపత్తుల స్పందన సంస్థ ఆలయం వద్ద ఆరుబయట ఫైర్ ఇంజన్ల సిబ్బందిని అందు బాటులో ఉంచాలన్నారు. జిల్లా తూనికలు కొలతలు ఫుడ్ సేఫ్టీ పౌరసరఫరాల అధికారులు తినుబండారాల దుకాణాల వద్ద ఆహార కల్తీ ,తూనికలు కొలతల్లో మోసాలు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.మాధవి ఆర్డిఓ లు పి. శ్రీకర్ డి. అఖిల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పునరావాసం అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాతే ఓట్లు బదిలీ చేయాలి



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండలంలోని జీడిగుప్ప గ్రామానికి చెందిన కొండరెడ్ల కు కూనవరం మండలం భైరవపట్నం గ్రామంలో ఆర్ అండ్ ఆర్ పునరావాసం కల్పించిన చోట, అన్ని వసతులు సమకూర్చిన తరువాతే ఓటర్ల జాబితా తాను బదిలీ చేయాలని ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకుడు ముర్ల కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని జీడిగుప్ప గ్రామంలో జీడిగుప్ప సచివాలయం సిబ్బంది సర్పంచ్ మూట్ల బాలరాజ్ అధ్యక్షతన ఆర్ అండ్ ఆర్ కాలనీ బైరవపట్నానికి సంబంధించిన పంచాయతీలోకి జీడిగుప్ప గ్రామస్తుల ఓట్లు బదిలీ కోసం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు ముర్ల కనకా రెడ్డి మాట్లాడుతూ ఎంచుకున్న ఆర్ అండ్ ఆర్ పునర్వాస కాలనీలో బిల్డింగ్స్ డ్రైనేజ్ బడి, గుడి అనేక మౌలిక సమస్యలు ఉన్నాయనీ, అందుకు ఓటర్ కార్డ్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఏ ఒక్క ఆధారాన్ని మార్చకూడదని పునర్వాస కాలనీలో అన్ని సదుపాయాలు సమకూర్చినప్పుడే మా యొక్క ఓట్లను వేరే చోటకి బదిలీ చేయాలని, పంచాయతీ ఎన్నికల సమయం వస్తే గనుక జీడిగుప్ప పంచాయతీకి సంబంధించిన పంచాయితీ ఎన్నికలు జీడిగుప్ప పంచాయతీలోనే జరిపించాలని ప్రభుత్వాన్ని కోరితూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పేసా కమిటీ సభ్యులు కదల కొండారెడ్డి, వల్ల గణపతి రెడ్డి, కోట్ల ఆనంద రెడ్డి, కనుగుల హేమలత, కెచ్చల హరినాథ్ రెడ్డి, కనుగుల పెద్ద శ్రీనివాస్ రెడ్డి, జీడిగుప్ప కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది జీడిగుప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ వీసీకి హాజరైన డిఆర్ఓ, జిల్లా అధికారులు

**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**



రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన అన్ని జిల్లాల కలెక్టర్ల 5వ సమావేశాన్ని కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు జిల్లా అధికారు లతో కలిసి వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా ఉపాధి అధికారి జి శ్రీనివాసు, సీపీవో పీ.త్రినాథ్, డిప్యూటీ చీఫ్ ఇన్ ఫ్యాక్టరీస్ శంకర్రావు, డ్వామా కార్యాలయ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా పరిషత్ ఏవో ఎం.బుజ్జిబాబు, జిల్లా అటవీ, వైద్య ఆరోగ్యం, కమర్షియల్ టాక్స్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట నియోజకవర్గంలోని
## ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్ల నిధులు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



కొత్తపేట - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి మొత్తం రూ.4.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మందపల్లి శ్రీ పార్వతీ సమేత మందేశ్వర స్వామి వారి ఆలయంలో తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు, పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వర స్వామి వారి ఆలయంలో రాజగోపురం పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు, రావులపాలెం మండలం పొడగట్లపల్లిలోని శ్రీ ఉప్పలపాటి జానకిరామయ్య అన్నదాన చౌల్ట్రీలో అన్నదాన మండపం పునర్నిర్మాణానికి రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ వాగ్దేవి మహాలక్ష్మమ్మ-ముత్యాలమ్మ ఆలయంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ద్వారా ఉపాధి అవకాశాలు

### సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల గైడెన్స్ సెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రావులపాలెం - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ఏర్పాటు ద్వారా యువత, మహిళలు ఉపాధి పొందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. గురువారం రావులపాలెం ఎంపీడీవో కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల గైడెన్స్ సెల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించాలనుకునే యువత, మహిళలకు రుణాలు, అనుమతులు, సబ్సిడీ తదితర అంశాలపై పూర్తి మార్గదర్శనం ఈ గైడెన్స్ సెల్ ద్వారా అందిస్తామని తెలిపారు. మొదటి దశలో కనీసం 50 నుంచి 100 మంది పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో బ్యాంకుల సహకారం కోరినట్లు చెప్పారు. అనంతరం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల కోసం నూతనంగా నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. అలాగే కొత్తకాలనీలో మహిళ సాధికారత కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, దేవ వరప్రసాద్

**ప్రజా భూమి ప్రతినిధి-రాజోలు**



1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ మంచినీటి సరఫరాలో భాగంగా గురువారం సఖినేటి పల్లిలంక పాటిలంక/చింతావారి పేటలో 20 వేల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణానికి రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ శంకుస్థాపన చేశారు. తదుపరి వాటర్ గ్రిడ్‌లో భాగంగా శృంగవరప్పాడు పాటివారి గ్రూపు సత్తెమ్మ గుడి దగ్గర 20 వేల లీటర్ల వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, కరెంట్, రోడ్లు, పారిశుధ్యం దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో చాల వరకు పనులు పూర్తి చేశాం అని వచ్చే ఏడాదిన్నర లో పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. అదే విధంగా డంపింగ్ యార్డులు విషయంలో పంచాయతీ లు క్లస్టర్ ఏర్పడి తగు స్థలాన్ని సమకూర్చుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన

### ఇలాంటి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందిస్తాయి-విద్యాశాఖాధికారులు



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం - ఆత్రేయపురం మండలంలో మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన మండల విద్యాశాఖాధికారులు పి.వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి ఎస్ రాజు మాట్లాడుతూ, విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని, ఏడు థీమ్‌లలో మొత్తం 65 ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. సుమారు 100 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా, విద్యార్థుల ప్రాజెక్టులు వీక్షకులను ఆకట్టుకున్నాయి. మండల స్థాయిలో ఏడు థీమ్‌లలో ప్రథమ స్థానాల్లో నిలిచిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది రాంబాబు, బాబీ, సీఆర్ఎంలు సుధాకర్, ఆత్మారావు, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలి

## రావులపాలెంలో మండల స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**




రావులపాలెం - విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈవో-2 బి. శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఎంఈవో-2 బి. శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి. రాంబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గొలుగూరి వెంకటరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ కె. సోమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.సూర్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. శాస్త్రవేత్తలంతా మొదట్లో సామాన్యులేనని, ఆలోచనా విధానంతోనే వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగారని వివరించారు. మండల స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనలో ఏడు థీమ్స్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టుల్లో జెడ్పీహెచ్ఎస్ ఉబలంక మూడు థీమ్స్‌లో, జెడ్పీహెచ్ఎస్ వెదిరేశ్వరం రెండు థీమ్స్‌లో, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల రావులపాలెం రెండు థీమ్స్‌లో ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పి. కనికిరెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ కె. సోమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. సూర్యనారాయణ రెడ్డి తదితరులు ప్రారంభించారు. మండలంలోని 10 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ఏడు థీమ్స్‌లో మొత్తం 72 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉత్తమ ప్రాజెక్టుల ఎంపికలో న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు వై. విశ్వకనకం, కె. నాగేశ్వరరావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం. జానకీదేవి, నోడల్ జీహెచ్ఎం టి. శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు వి. శేషుకుమారి, సీహెచ్. శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు ఎన్. సుమన్, జి. ఇమ్మానియేల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మూర్తి, సీఆర్ఎంటీలు నాగరాజు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది

- వారి సమస్యల పరిష్కారానికి కూడా చొరవ చూపుతోంది
- అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్
- ధర్మవరంలో అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన శ్రీరామ్

ప్రజా భూమి, ధర్మవరం



గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన 5జీ మొబైల్ ఫోన్లను ధర్మవరం పట్టణంలో అంగన్వాడీలకు ఆయన అందజేశారు. ధర్మవరం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్మవరం పట్టణం, ధర్మవరం రూరల్ మండలంలోని 230 మంది అంగన్వాడి కార్యకర్తలు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ఈ సెల్ ఫోన్లు అందజేస్తున్నారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడానికి ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడుతాయన్నారు. ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలనే ఆలోచనతో ప్రభుత్వం సెల్ ఫోన్లు అందజేస్తోందన్నారు. మూడేళ్లు దాటిన తర్వాత పిల్లలకు భోజనం తినడం దగ్గర నుంచి అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా ప్రభుత్వం నుంచి వచ్చే వాటిని అందించాలన్నారు. ఎక్కడైనా కాలం చెల్లిన వాటిని వినియోగిస్తే.. దాని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు. ఇది మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తుందన్నారు. అలాగే బాల్య వివాహాలు నివారణపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతుందని పరిటాల శ్రీరామ్ అన్నారు...





# డాక్టర్ రామసుబ్బయ్యతో మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉంది

**-ఆయన మృతి మమ్మల్ని కలిచివేసింది.. పరిటాల సునీత, శ్రీరామ్**
**-పరిటాల రవీంద్ర వర్ధంతి సమయంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు**
**-డాక్టర్ రామసుబ్బయ్య మరణం అందరికి తీరని లోటు.. సునీత, శ్రీరామ్**

ప్రజా భూమి, ధర్మవరం



వైద్యరంగంలో విశేషమైన సేవలందించిన డాక్టర్ రామసుబ్బయ్య గారి మరణం వ్యక్తిగతంగా తమ కుటుంబానికి తీరని లోటని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. డాక్టర్ రామసుబ్బయ్య మరణంపై వారు విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని.. అలాగే వారి కుటుంబ సభ్యులు దీని నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో డాక్టర్ రామసుబ్బయ్య తో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిటాల రవీంద్ర మరణం తర్వాత ఆయన వర్ధంతికి అనేక సార్లు వెంకటాపురంలో రెడ్ క్రాస్ సొసైటీ తరుపున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తమకు వచ్చిన గుర్తింపుకు ప్రధానమైన కారణం డాక్టర్ రామసుబ్బయ్య అన్నారు. ఆయన జిల్లా వైద్య రంగానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటాయని సునీత, శ్రీరామ్ అన్నారు...



# హిందూపురం జిల్లా ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం చేయండి

**-చైర్మన్ కు విన్నవించిన జిల్లా సాధన సమితి నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం జిల్లా ఏర్పాటుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలని జిల్లా సాధన కమిటీ నాయకులు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ను కోరారు. గురువారం చైర్మన్ చాంబర్ లో జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు ఇందాద్ నేతృత్వంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం జిల్లా కోసం అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి హిందూపురం జిల్లా ఏర్పాటుపై ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరారు. అలాగే శుక్రవారం హిందూపురంలో నిర్వహించే ర్యాలీ లో పాల్గొనాలని, అక్కడ జిల్లా కు మద్దతుగా మాట్లాడాలని, అలాగే ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జిల్లా కోసం పోరాడారని, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉందని, ఎమ్మెల్యే హిందూపురం ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జిల్లా సాధించే విషయమై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లా సాధన కోసం చేస్తున్న ప్రయత్నానికి అభినందనలు తెలియజేస్తూ జిల్లా కోసం కౌన్సిల్ సమావేశ ఏర్పాటు విషయాన్ని ఎమ్మెల్యే తో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు, అభ్యర్థనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి జిల్లా సాధించే విషయంలో సంపూర్ణ మద్దతుఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితిగౌరవ అధ్యక్షులు బాలాజీ మనోహర్, కార్యదర్శి నూర్ మహమ్మద్, గౌరవ సలహాదారులు ఉమర్ ఫరూక్, సోమశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి జమీల్, ఉపాధ్యక్షులు బాబావలి, అమానుల్లా కార్యదర్శులు కేబి. శంకరయ్య, విద్యార్థి నాయకులు కదరిష్, అతిక్, నరసింహమూర్తి, భారత్ చంద్ర, ఎంఐఎం ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల పిపిపి విధానం రద్దు చేయాలి-సిపిఐ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యంతో నిర్వహించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే సంబంధిత విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ, పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 14 వైద్య కళాశాలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం, సత్య సాయి, మదనపల్లి, జిల్లాల్లో గతంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. వైద్య కళాశాలలను నూరు శాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని వాపోయారు. దీనివల్ల కేవలం నష్టపోయేది విద్యార్థులు మాత్రమే కాదని అనేకమంది పేద వర్గాల ప్రజలు కూడా ఉచిత వైద్యానికి దూరమవుతారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్య విధానం సిగ్గుచేటని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాబు, శ్రీనివాసులు, సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బద్రి, గిరీష్, అమర్, విజయ్, వంశీ, అజయ్, యశ్వంత్, కిరణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




# బత్తలపల్లి మండల అంగన్వాడీ వర్కర్లకు 5జీ ఫోన్లు, ప్రమోషన్ పత్రాల అందజేత

## -అంగన్వాడీ వర్కర్లకు 5జీ ఫోన్లు పంపిణీ చేసిన హరీష్ బాబు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బత్తలపల్లి మండలానికి చెందిన అంగన్వాడీ వర్కర్లకు 5జీ మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడంతో పాటు, మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని స్వయంగా అంగన్వాడీ వర్కర్లకు 5జీ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే, ఇప్పటివరకు మినీ అంగన్వాడీ వర్కర్లుగా సేవలందిస్తున్న వారికి మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ .... గ్రామీణ స్థాయిలో అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వానికి కీలకమైన సేవలను అందిస్తున్నారని కొనియాడారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన మహిళా–శిశు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజల వద్దకు చేరుతున్నాయంటే అందుకు అంగన్వాడీ వర్కర్ల కృషే ప్రధాన కారణమని పేర్కొన్నారు. మహిళా–శిశు సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హరీష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటివరకు పనిచేస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని వివరించారు. ఈ నిర్ణయంతో ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి, సేవల పరిధి విస్తరించడంతో పాటు ప్రజలకు అందే సేవల నాణ్యత పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా, మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా ప్రమోషన్లు కల్పించడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఈ ప్రమోషన్లతో వర్కర్లలో ఆత్మవిశ్వాసం పెరిగి, మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో ప్రజలకు సేవలందించేలా ప్రోత్సాహం కలుగుతుందని తెలిపారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా అంగన్వాడీ వ్యవస్థను ఆధునీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే అంగన్వాడీ వర్కర్లకు 5జీ మొబైల్ ఫోన్లను అందజేస్తోందని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ మొబైల్ ఫోన్ల ద్వారా పిల్లల ఆరోగ్య వివరాలు, పోషణ సమాచారం, గర్భిణీ మహిళల రికార్డులు, ప్రభుత్వ పథకాల అమలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు సంబంధిత అధికారులతో వేగంగా సమన్వయం చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. అంగన్వాడీ వర్కర్ల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో కూడా కట్టుబడి ఉంటామని హరీష్ బాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ వర్కర్లలో నూతన ఉత్సాహాన్ని నింపిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ. సరస్వతి, సూపర్వైజర్లు దేవమణి, చంద్రమ్మ, యర్రమ్మ, లలితమ్మ, బీపీసీ. ఓబులమ్మ, ప్రాజెక్ట్ లీడర్లు, సెక్టార్ లీడర్లు, మినీ సెంటర్స్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిగుబ్బలో ఆర్డీవో ప్రజా గ్రీవెన్స్ నిర్వహణ

**స్మశాన వాటిక నుంచి జాతీయ రహదారి పరిహారం వరకు- 360 కి పైగా వినతుల వరద**

ముదిగుబ్బ, ప్రజాభూమి



మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్ (మీకోసం- ప్రజా పరిష్కార వేదిక) కార్యక్రమం ముదిగుబ్బలో పేరుకుపోయిన ప్రజా సమస్యలకు అద్దం పట్టింది. ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేదికకు వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై భూ వివాదాలు, పట్టణ మౌలిక సదుపాయాల లోపాలపై సుమారు 350 కి పైగా వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ మునిస్వామి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గంగన్న, మండల సర్వేయర్ సుశాంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర రెడ్డి సహా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**స్మశాన వాటిక లేకపోవడంపై తీవ్ర ఆవేదన...**

దాదాపు 20 వేల జనాభా ఉన్న ముదిగుబ్బ పట్టణంలో ఇప్పటివరకు హిందూ స్మశాన వాటిక లేకపోవడం పట్ల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూమి లేని చోట ప్రైవేటు భూమిని గుర్తించి కేటాయించాలని కోరుతూ పబ్లిక్ జాయింట్ రివ్యూ సిస్టమ్ (పీజేఆర్ఎస్)లో వినతిపత్రం సమర్పించారు.

**ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఆరోపణలు...**

కస్తూరిబా కాలనీలో ప్రభుత్వం ఆమోదించిన లేఔట్‌కు విరుద్ధంగా భవిష్యత్ అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గతంలో కొందరు అధికారుల సహకారంతో ఆన్లైన్‌లో ప్రభుత్వ భూములను నమోదు చేసుకుని, డూప్లికేట్ పట్టాలు సృష్టించి విక్రయాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.



**క్రీడామైదానం భూమిపై అక్రమాలు**

ముదిగుబ్బలో క్రీడామైదానానికి కేటాయించిన భూమిలోనూ నకిలీ పట్టాలతో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే నిర్మాణాలను నిలిపివేసి ఆ స్థలాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని కోరారు. గత ఐదేళ్లలో పేదల భూములు నకిలీ పట్టాలతో కబ్జా చేసిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**చెరువు కలుషితం%ొ% డ్రైనేజీ మళ్లించాలని డిమాండ్జ**

పట్టణంలోని మురికి కాలువల నీరు చెరువులోకి చేరడంతో చెరువు నీరు తీవ్రంగా కలుషితమవుతోందని, దీని వల్ల చేపలు, పశుపక్షాదులు మృతి చెందుతున్నాయని తెలిపారు. ఈ నీటిని వ్యవసాయానికి కూడా వినియోగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ డ్రైనేజీ నీటిని చెరువులోకి వెళ్లకుండా మళ్లించాలని కోరారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తుమ్మల మనోహర్ ఆర్డీవో మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## -ముద్దిరెడ్డిపల్లిలో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వార్డుల్లో ప్రజలందరికీ మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ముందుకెళుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు ఏర్పాటు చేయాలని, మురికి కాలువలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని అనేక సమస్యలను స్థానికులు చేరిన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. రహదారులు, మురికి కాలువల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇటీవల విడుదలైన రూ.92 కోట్లతో వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే హిందూపురం పురపాలక సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలకు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏ.సీ. నాగరాజు, మంచాల మారుతి, డి.హరీష్ కుమార్, అమర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శుక్రవారం 19 డిసెంబర్ 2025


## ప్రైవేటు విద్యాసంస్థలకు ఆర్థిక భారం తగ్గించిన నారా లోకేష్
## రుణపడి ఉంటాం-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను

ప్రజాభూమి,పులివెందుల టౌన్



దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలకు అత్యంత ఆర్థిక భారంగా తయారై న ఫైర్ సంబంధించిన నిరభ్యంతర సర్టిఫికెట్ విషయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారని వైయస్సార్ కడప జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా పాఠశాల బిల్డింగ్ గతంలో అయితే ప్రతి ఏడాది ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి మొదటి అంతస్తు వరకు అనుమతి తీసు కోవాల్సి ఉండేదని, ఇది చాలామంది నిరుద్యోగ యాజమాన్యాలకు చాలా భారంగా ఉండేదన్నా రు.కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 30 మీటర్ల ఎత్తు లోపు ఉన్న పాఠశాల భవన నిర్మాణాలకు సంబంధించి ప్రతి ఐదు సంవత్సరా లకు ఒకసారి ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి నిరభ్యంతర సర్టిఫికెట్ తీసుకునే వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం అన్నారు. ఆ విధంగా మండల స్థాయిలో లేదా నియోజకవర్గస్థాయిలో పాఠశాలలు నిర్మించినటువంటి నిరుద్యోగులకు ఈ నిర్ణయంతో చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొన్నటువంటి ఈ దశాబ్దాల కాలంనాటి సమస్యను ఎంఎల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,కంచర్ల శ్రీకాంత్ ,వేపాటి చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ,రాజశేఖర్ లు మంత్రి దృష్టికి తీసుకెళ్లటం వారికి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు కూడా సరైన గుర్తింపు, గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యాశాఖ మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రైవేట్ విద్యాసంస్థల భవిష్యత్తుకు భరోసా కల్పించినట్లయిందన్నారు. అతి త్వరలో ప్రైవేట్ విద్యాసంస్థల లోని అన్ని యూనియన్లను సంప్రదించి విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్సీల సహకారంతో కలిసి ఆయనకు ఒక వేదికగా ధన్యవాదాలు చెప్పే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్ట బోతున్నామని గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు.

## అగ్నిమాపక శాఖ ఎన్ఓసి వ్యవధి ఐదు సంవత్సరాలకు పెంచడం హర్షణీయం

### - కడపజిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బిఎస్. రమణారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రైవేట్ విద్యాసంస్థలకు అగ్నిమాపక శాఖ ఇచ్చే నిరభ్యం తర పత్ర వ్యవధిని ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 178 ను విడుదల చేయడం పట్ల కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బిఎస్. రమణా రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ప్రైవేట్ విద్యా సంస్థలకు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో విడుదల చేసినందుకు మంత్రి లోకేష్ కు , జీవో విడుదలకు చొరవ చూపిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడిగా భూపేష్ రెడ్డి నియామకం పట్ల హర్షం

ప్రజాభూమి, వేముల



తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడుగా జమ్మలమడుగు నియోజకవర్గం కు చెందిన భూపేష్ రెడ్డిని నియమించడం చాలా హర్షనీయమని టిడిపి యువ నాయకుడు ఎమ్.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. నూతనంగా టిడిపి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన భూపేష్ రెడ్డిని గురువారం టిడిపి యూత్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. 2004 నుండి ప్రత్యక్ష రాజకీయాలలో కొనసాగుతూ అందరి మన్ననలు పొంది జిల్లా అధ్యక్షుడు స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని తెలిపారు. భూపేష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకోవడం జరుగుతుందని తెలిపారు. టిడిపి పార్టీ యువతకు అవకాశం ఇవ్వడంతో పార్టీలో మరింత జోస్ పెచ్చేందుకు భూపేష్ రెడ్డి నియామకం ఎంతో పార్టీకి ఉపయోగ పడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భూపేష్ రెడ్డి సారధ్యంలో టిడిపి పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్రంలోనే కడప జిల్లా వైద్యసేవలలో మొదటి స్థానం - డి ఎం హెచ్ ఓ డాక్టర్ కేనాగ రాజు

ప్రజా భూమి,కడప సిటీ :



గురువారం నాడు జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయము నుండి వెలువడిన ఒక ప్రకటన లో డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె నా గరాజు ఈ విధముగా తెలియ జేశారు మన జిల్లా కలెక్టర్ చెరు కూరి శ్రీధర్ సూచనలు, సలహా తో ప్రతి నెల ప్రగతి నివేదిక లో భాగంగా నవంబర్ మాసంలో హాస్పట్ల నందు డెలివరీలు,ఇ న్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, ల్యాబ్ టెస్టులు, వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశు సంరక్షణ సేవలు,తాత్కాలిక పద్ధతుల కు సంబంధించి ప్రజలకు మెరు గైన,సరియైన సమయంలో వై ద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లా మొదటి స్థానం దక్కించుకున్నదని ఆయన తెలియపరిచారు. కడప జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప ట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాది కారులందరికి, పారామెడికల్ వైద్య సిబ్బందికి అభినందనలు తెలుపుతూ,ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ,వైద్య సేవలు సరైన సమయంలో అందించి ఎల్లవేళలా ప్రగతి స్థాన ములో ముందంజలో ఉండవ లెనని వైద్యాధికారులందరికి ఆయన తెలియజేసారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి

### - ఈనెల 21 పల్స్ పోలియో
### - టాస్క్ ఫోర్స్ సమావేశంలో అధికారులు



ప్రజాభూమి, వేంపల్లె

ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఓ కుళాయమ్మ సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ సభాభ వనంలో పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. అలాగే సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా 51 బూత్ లను ఏర్పాటు చేసి, దాదాపు 0-5 వయసు గల 5345 మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత, సూపర్వైజర్లు స్వర్ణలత, సుభద్ర, ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, తాళ్లపల్లి పిహెచ్సి డా.నిహారిక, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సిబ్బంది అరుణాదేవి, అంకయ్య, బసయ్య, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప కమిషనర్ కు వినతి పత్రం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని ప్రవీణ్ నాయుడు

ప్రజా భూమి, కడప సిటీ:



గురువారం నాడు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె ప్రవీణ్ నా యుడు మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డిని ఆయన చాంబర్లో కలిసి 6వ వార్డు, కొం డాయపల్లి నుండి మాచుప ల్లి రోడ్ కీ వెళ్ళేదారిలో వీధి దీపాలు అరకొరగా ఉన్నాయని,ఈ చలికాలంలో త్వరగా చీకటి ప డుతుండటంతో, సాయంత్రంవేల పాఠశాలు, ట్యూషన్ల నుండి విద్యార్థులు మరియు విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే స్త్రీలు భయభ్రాంతులకు గురవు తున్నారు అన్నారు. ఈ దారి మధ్యలో, స్మశానం ఉండటం, దారిపోడవునా కంప చెట్లు గుబూరుగా పెరగడం వలన విష సర్పాలు,కిటకాలతో ఆ దారిలో వెళ్ళేవారికి అపాయంగా ఉంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జనర ల్ సెక్రటరీ సురేంద్ర,భరత్, విన య్,చిన్నచౌక్ మండల అధ్య క్షులు రమణ రెడ్డితో కలిసి మునిసిపల్ కమిషనర్ కు అ యన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యపైన సానుకూలంగా స్పందించిన కమిషనర్ సదరు శాఖకు వెంటనే సమస్య పరిష్కారం కోరకు ఆదేశించడం జరిగింది.

## క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్స్ ద్వారా పోలీసు వ్యవస్థ మరింత పటిష్టం

### -డీఎస్పీ మురళి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో కడప జిల్లా ఎస్పీ విశ్వనాథ్ ఆదేశాలతో పోలీస్ సిబ్బందికి క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్ ప్రతిష్టాత్మక ప్రణాళికకు సంబంధించి పోలీస్ సిబ్బందికి పులివెందుల డిఎస్పి మురళి , రూరల్ సీఐ ఎన్వి రమణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోలీస్ స్టేషన్ స్థాయిలో పోలీసింగ్ యొక్క సామర్థ్యాన్ని మరియు ప్రభావాన్ని పెంపొందించడానికి సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సిసిటిఎన్ ఎస్ రూపొందించి అమలు చేయడం జరుగుతోందన్నా రు. ఈ వ్యవస్థ ద్వారా పౌరులకు, అద్దెదారులు, గృహ సహాయకులు, డ్రైవర్లు మొదలైన వారి పూర్వ ధ్రువీకరణ సేవలను అందిస్తుందని తెలి పారు. తప్పిపోయిన వ్యక్తుల కోసం శోధించడం, ప్రకటిత నేరస్తుల సమాచారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లే ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాభూమి, పులివెందుల

మండలంలోని చెర్లోపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల లో బదిలీ అయినా ఉపాధ్యాయులు మధుసూదన్, మిట్ట నాయక్, అశ్వర్థరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయు డు పప్పుగారి రామ్మోహన్ రెడ్డిని గ్రామస్తులు,



ప్రస్తుత ఉపాధ్యాయులు గురువారం స్థానిక పాఠశా లలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మనోహార్ రెడ్డి మాట్లా డుతూ గ్రామంలో విద్యాభివృద్ధికి బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వ సాధారణమన్నా రు. అయితే వారి సేవలను గుర్తించి సన్మానించడం వారు విధి నిర్వహణలో చేసిన పనితీరుకు నిదర్శ నం అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామ్మోహన్ రెడ్డి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లేశ్వర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం పనింద్రనాథ్, పి ఆర్ టి యు నాయకుడు విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోంది

### - ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తో చర్చించినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గం బీటెక్ రవి ఆధ్వర్యంలో జిల్లాలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఎర్రబల్లె చెరువు నింపి మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలకు భరోసా ఇస్తున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. జడ్పీటీసీ ఎన్నికలలో గెలిచి ప్రజలకు బీటెక్ రవి అండగా ఉన్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైసీపీ నాయకులు, వైసిపి కార్యకర్తలు భారీగా ఈ పది రోజుల కాలంలోనే అనేక కుటుంబాలు బీటెక్ రవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారని అన్నారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో నియోజకవర్గం లో టిడిపి రెపరెపలాడుతోందని తెలపడం జరిగిందని చెప్పారు. జిల్లాలో గిరిజనులకు ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని అలాగే గిరిజనులకు అన్ని విధాలుగా త్రాగునీటి, రోడ్డు, నూతన ఇళ్లు, విద్యా, వైద్యం ఇతర వసతులను కల్పించాలని కోరినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత బలపడే దిశగా ముందుకెళ్తున్నామని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు.

## యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన యూత్ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని గురువారం వైకాపా యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకుర రవికుమార్, పులివెం దుల నియోజకవర్గం బీసీ సంఘ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, గజ్జల ఆదినారాయణ రెడ్డి, ప్రేమ్ రెడ్డి పుల్లారావులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దుష్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల స్థితిగతులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో యువత ముందుండి ఎన్నికల సజావుగా జరిపిం చాలని, వైకాపా పార్టీ గెలిపియంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో కుట్రలు పందుతుందని వాటిని యువత సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న 2.0 లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.

## భవన నిర్మాణం స్లాబ్ కోసం 4 లక్షలు ఎంపీ నిధులు మంజూరు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గం సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాస మితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం లో భాగంగా స్లాబ్ పనుల కొరకై కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధుల నుండి 4 లక్షల రూపాయలుమంజూరు అయినట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్పులివెందుల పర్యటన వచ్చిన సమయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంతో కలిశారు. తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవననిర్మాణం వివరాలు తెలుసుకున్న జగన్ భవన నిర్మాణానికి సహకరిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈ నిధులు స్లాబ్ కొరకు మంజూరు చేసి నట్టు ఆయన తెలిపారు. సందర్భంగా వైయస్జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డి లకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి తరపునరాజు, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని మున్సిపల్ చైర్మన్ డా. వల్లెపు వరప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక బాకరాపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్లో ఈ నెల 21 వ తేది జాతీయ పోలియో దినం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ డి రాముడు తో కలిసి సచివాలయ ఏ.ఎన్. ఎమ్. ఆశ,అంగన్వాడి వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ల కు రెండు చుక్కలు అన్న నినాదంతో ఏ.ఎన్. ఎమ్, ఆశ,అంగన్వాడీలు కలిసి ఉదయం 7 గం నుండి సాయంత్రం 5 గం వరకు ప్రతి ఇంటికి వెళ్ళి - నుంచి 5 సం లోపు పిల్లలను గుర్తించి వారందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. పిల్లలు ఆరోగ్య సమస్యలతో ఉన్న సరే కచ్చితంగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమా జానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏం.పి డి.ఓ., ఐ.సి.డి.ఎస్.అధికారిని సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం

### విద్యుత్ ఆదా మనందరి బాధ్యత- డి ఈ ప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల




ఇంధన పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగు నిద్దాం అని డి ఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ ఆవరణ వరకు విద్యుత్ ఉద్యోగుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా నుసారం ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం అనే ప్రోగ్రాం ద్వారా విద్యుత్తును ఆదా చేసి భావితరాలకు బాటక నిలవాలని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించ మని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. ఎల్ఈడి బల్బుల వాడకంతో కరెంటు బిల్లు తగ్గించుకోవచ్చు అన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ బల్బులు,ఫ్యాన్లు, ఏసీలు ఆఫ్ చేసి ఉంచాలన్నారు. విద్యుత్ దాదా చేసి భావితరాలకు భరోసానిద్దామని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో ఏడిఈ గురు మోహన్ రెడ్డి,ఏఈఓ విజయలక్ష్మి, జగదీశ్ రెడ్డి రమేష్ రెడ్డి తదితర లైనింగ్స్ బెటర్లు లైన్మెన్లు విద్యుత్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానంలో ముదరష్టపు పనులు చేస్తున్న ఈవో నవీన్ కుమార్ పై చర్యలు తీసుకోండి

## -గూడూరు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆలయ సిబ్బంది

ప్రజాభూమి ప్రతినిధి - చిల్లకూరు



ఆలయ పరిసరాల్లో మద్యం సేవించడం, సిబ్బందిని దుర్భాషలాడడం, మహిళల్ని అసభ్యంగా దూషించడం, జీతాలు కావాలని ఆపేయడం, మిమ్మల్ని ఉద్యోగం నుండి పీకేస్తా అనడం ఇలా ఒకటేమిటి ఈవో పాపాల చిట్టా కొండవీటి చాంతాడంత అంటున్న ఆలయ సిబ్బంది. ఈఓ నవీన్ బెదిరించడం, భయపెట్టడం నాకు ఎమ్మెల్యే అండ అని చెప్పడం తో నేరుగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను కలిసిన బాదితులు. న్యాయం చేస్తా ఈఓ పై చర్యలు తీసుకుంటాం అన్న ఎమ్మెల్యే. గతం లో పని చేసిన చోట కూడా నవీన్ కుమార్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కూడా స్పందించి ఇలాంటి వారిని దేవాదాయ శాఖ నుండి తప్పించాలని స్థానికులు ఆలయ సిబ్బంది భక్తులు కోరుతున్నారు. తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ చిల్లకూరు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానం ఉంది. ఈ దేవస్థానానికి జిల్లా ప్రజలే కాకుండా వివిధ జిల్లాలు రాష్ట్రాలు దేశాల నుండి కూడా భక్తులు వస్తూ ఉంటారు. ఎంతో పవిత్రమైన ఈ పుణ్యక్షేత్రంలో ముత్యాలమ్మ వారు భక్తులకు కొంగుబంగారమై నిలుస్తుంది. ఇలాంటి పవిత్ర పుణ్య క్షేత్రానికి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా పని చేస్తున్న నవీన్ కుమార్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర వివాదంగా మారింది. ఆలయ సిబ్బంది ఇప్పటికే అనేక దఫాలుగా నవీన్ కుమార్ తమను వేధిస్తున్నాడని బూతులు తిడుదుతున్నాడని మహిళలనీ కూడా చూడకుండా చెప్పలేని విధంగా అసభ్యకర రీతిలో మాట్లాడుతూ..మానసికంగా బాధిస్తూ..వేధిస్తూ..ఉన్నాడని జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి బతిమిలాడుకుంటే కొంత జీతం ఇచ్చి మిగతాది ఆపేస్తున్నాడని మీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకోండి నన్ను ఏమీ పీకలేరు నాకు ఎమ్మెల్యే అండ ఉంది మిమ్మల్ని రోడ్ల మీద పడేస్తా ఉద్యోగంలో నుండి పీకేస్తా అంటూ బెదిరించడం నవీన్ కుమార్ కు పరిపాటిగా మారిపోయిందనీ దీంతో తీవ్ర భయాందోళన గురైన ఆలయ సిబ్బంది చాలా రోజులు వరకు నోరు మెదపలేకపోయామని కానీ నవీన్ కుమార్ ఆగడాలు స్తుతిమించడం. చివరికి ఈఓ నవీన్ ఆలయ పరిసరాల్లో మద్యం సేవించడం మితి మీరిపోయిన ఆగడాలతో విసిగిపోయిన ఆలయ సిబ్బంది నేరుగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను కలిసి జరుగుతున్న వ్యవహారం పై లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందించారు. మీ పేరు చెప్పి మమ్మల్ని బెదిరిస్తున్నారు అని ఆలయ సిబ్బంది చెప్పగానే ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పందించి వెంటనే ఆలయ ఈవో కి ఫోన్ చేసి చివాట్లు పెట్టారనీ ఆలయ సిబ్బందితో తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారనీ సిబ్బంది తెలిపారు. ఎంతో పవిత్రమైన అమ్మవారి ఆలయంలో కార్యనిర్వహణ అధికారిగా పని చేస్తూ ఎంతో పవిత్రంగా ఉంటూ ఇటు భక్తులకు అటు ఆలయ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆలయ అభివృద్ధికి సమగ్రమైన చర్యలు తీసుకోవాల్సిన ఈవో అమ్మవారి ఆలయ అభివృద్ధి గురించి ఆలోచించుకుండా ఆలయ సిబ్బంది పై దొరలాగా పెత్తనం చేస్తూ అపవిత్రమైన పనులు చేస్తూ ఏకంగా ఆలయ పరిసరాల్లో మద్యం సేవిస్తూ అమ్మవారి ఆలయానికి ఓ గుదిబండలా మారిన ఈవో నవీన్ కుమార్ పై ఉన్నతాధికారులు విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోకుంటే ఆలయ పవిత్రత దెబ్బతినడంతో పాటు సిబ్బంది కూడా మానసికంగా తీవ్ర



వేదనలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఇలాంటి అధికారులను దేవాదాయ శాఖ నుండి తప్పించాలనీ దేవాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి కూడా ఇలాంటి వారి పై చర్యలు తీసుకునేలా చూడాలని స్థానిక ప్రజలు ఆలయ సిబ్బంది కోరుతున్నారు...

# మాజీ టిటిడి బోర్డు మెంబర్ ఎన్టీఆర్ రాజు మృతి

## ఎన్టీఆర్ వీరాభిమాని టీడీపీ సీనియర్ నాయకుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాని సతీమణి సుధా రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తండ్రి ఎన్టీఆర్ వీరాభిమాని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ టిటిడి బోర్డు మెంబర్ ఎన్టీఆర్ రాజు మృతి



బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి స్థానిక నాయకులతో కలిసి తిరుమలలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఎన్టీఆర్ రాజు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# చల్ల కాలువ బ్రిడ్జి వంతెనకు తాత్కాలిక మరమ్మత్తులు-ప్రజాభూమి కథనానికి స్పందన

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్, దుగరాజపట్నం ఆర్ అండ్ బి రోడ్డు పై కోట చల్ల కాలువ వద్ద నిర్మించిన బ్రిడ్జి కం రోడ్డు వద్ద జంగిల్ క్లియరెన్స్ లేక బ్రిడ్జికి ఇరు వైపులా లోతైన గుంటలు ఉండటంతో చల్ల కాలువ బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం - ఆదుమరిస్తే ప్రమాదమే అనే వార్త ప్రజాభూమి దినపత్రికలో వచ్చిన కథనానికి ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించారు.



చల్ల కాలువ బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం - ఆదుమరిస్తే ప్రమాదమే వచ్చిన కథనానికి స్పందించిన ఆర్ అండ్ బి, ఈ.ఈ. రామాంజనేయులు, కోట సబ్ డివిజన్ ఆర్ అండ్ బి డి.ఈ. చంద్రశేఖర్ రెడ్డి మరియు ఏ.ఈ మల్లికార్జునరావు స్పందించి వెంటనే చల్ల కాలువ బ్రిడ్జి వద్ద జంగిల్ క్లియరెన్స్ గోతులను గ్రావెల్స్ తో పూడ్చే పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఆర్ అండ్ బి శాఖ వారు స్పందించి వెంటనే తాత్కాలిక మరమ్మత్తులకు వర్క్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణలో శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా చల్ల కాలువ వద్ద ఉన్న బ్రిడ్జికి రెండు వైపులా ఉన్న గుంటలను సహాయంతో శుభ్రం చేయించి వాటిలో గ్రావెల్ తో నింపి పటిష్టం చేస్తున్నారు. గూడూరు దుగరాజపట్నం రోడ్డు మార్గంలో చల్ల కాలువ బ్రిడ్జి సమీపంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లను వాటి కొమ్మలను నరికించడమే కాక జంగిల్ క్లియరెన్స్ చేస్తూ రోడ్డుకు ఇరు వైపులా గ్రావెల్ తోలి వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేసేందుకు గురువారం నుంచి పనులు చేపట్టామన్నారు. ఈ క్రమంలో గూడూరు నుంచి కోటకు వచ్చే క్రాస్ రోడ్ నుంచి దుగరాజపట్నం వరకు కూడా రోడ్డుకు రెండు వైపులా ఉండే చెట్ల కొమ్మలను తొలగించి దాంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఆ పనులు కూడా చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి శాఖ అధికారులు తెలిపారు. తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత మరమ్మత్తుల పై దృష్టి సారించి చల్ల కాలువ బ్రిడ్జిని కాపాడుకోవాలని బిఎస్ఎన్ఎల్ కేబుల్ వైర్లు మరమ్మతులకు గురైనప్పుడల్లా బ్రిడ్జికి ఇరు వైపులా చేపట్టే తవ్వకాలను ఆపివేయాలని పైపులైన్ల ద్వారా వారి కేబుల్స్ మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు...

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 71వ వారం డొక్కా సీతమ్మ



అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పని చేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట.చంద్రశేఖర్, పేట.చిరంజీవి, తేజ , గంధం శ్రీను, డాక్టర్ నక్క.ప్రసాద్, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, లక్ష్మణ్, మహర్షి రెడ్డి, ముని చంద్ర, చందు, రాజా, సాయి, గోపి, ముని కుమార్, గణేష్ వీర మహిళలు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట.శారద, నారాయణ, గాయత్రి, బత్తెమ్మ, నిర్మల, పద్మ, తదితరులు పాల్గొన్నారు...

# కండలేరు జలాశయంను సందర్శించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా రాపూరు మండలం లోని కండలేరు జలాశయాన్ని గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఇంజనీర్ల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం పూర్తి సామర్థ్యం 68 టీఎంసీలు కాగా ప్రస్తుతం 60.3 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఇంజనీర్లు ఎమ్మెల్యేకు వివరించారు. తెలుగుగంగ ద్వారా గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల ప్రజలకు అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేసేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. నీటి నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని రైతులు మరియు తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఆదేశించారు...

# యూరియా కొరత అంటూ రైతులను వేదించొద్దు

## రైతులకు సరిపడా యూరియా అందించాలి - రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



యూరియా కొరతంటూ రైతులను వేదించొద్దని చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రమైన చిన్నగొట్టిగల్లు గ్రోమోర్ కేంద్రము వద్ద యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు, మహిళా రైతులతో మాట్లాడారు. ఉదయం నుంచి యూరియా కోసం వేచి ఉన్న మిషన్ పని చేయడం లేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గ్రోమోర్ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు. గ్రోమోర్ కేంద్రంకు 150 బస్తాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సింహాల మోహన మాట్లాడుతూ..మండలానికి 1500 బస్తాలు



వచ్చినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారన్నారు. మండలంలో రబీ సీజన్లో పంట విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది అందుకు సరిపడా యూరియా తెప్పించాల్సి ఉంది. అధికారులు ప్రస్తుతం వచ్చిన యూరియానే సరిపోతుందని చెప్పడం పట్ల మండిపడ్డారు. రైతులు వరితో పాటు ఇతర పంటలకు కూడా యూరియా వాడుతున్నారు. వ్యవసాయ శాఖ వరి, ఉద్యాన పంటలు విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకొని యూరియా ఎంత అవసరం ఉందని గుర్తించాల్సిన అవసరం ఉంది అలా కాకుండా వరికి మాత్రమే యూరియా లెక్క కట్టడం వల్ల యూరియా కొరత వస్తుందన్నారు. రైతుల అవసరమైన యూరియా ను రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయక పోవడం దారుణం అన్నారు. మండలంలో పెరిగిన సాగు విస్తీర్ణంకు అనుగుణంగా యూరియా అందించాలి లేకపోతే రైతుల తిరుగుబాటు చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు...

# కాశీపురంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు - శాంతి, ప్రేమ సందేశానికి వేదిక



- పాస్టర్ ప్రశాంత్, డా.డేనియల్ చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం
- సూరిబాబు ముఖ్య ప్రసంగం - క్రీస్తు సందేశం పై హృదయ స్పర్శ
- సర్పంచ్ రవి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు
- చర్చ్ స్థల దాత సమక్షంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ కార్యక్రమం
- ఆకర్షణీయమైన క్యాండిలైట్స్ సర్వీస్ నిర్వహించిన ఇండ్లూరి శ్యామల
- కాశీపురంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఆధ్యాత్మికత - సంఘ ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు




తిరుపతి జిల్లా వాకాడు మండలం కాశీపురం గ్రామం ప్రీ క్రిస్మస్ వేడుకలతో శోభాయమానమైంది. క్రీస్తు జన్మ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో పాటు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. గ్రామంలోని క్రైస్తవ విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని క్రిస్మస్ పండుగ ముందస్తు ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకలకు గ్రామ పెద్దలు, సంఘ



నాయకులు, యువత, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా హాజరయ్యారు. చర్చ్ ప్రాంగణం విద్యుత్ దీపాలతో క్రిస్మస్ తారలు, రంగు రంగుల అలంకరణలతో కనువిందు చేసింది. క్రీస్తు జన్మ గాధను వివరిస్తూ..నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, బైబిల్ వచన పఠనాలు భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల క్యారల్స్, యువత నాటికలు, సందేశాత్మక నృత్యాలు క్రిస్మస్ యొక్క ప్రేమ, శాంతి, సేవ భావాలను హృద్యంగా ఆవిష్కరించాయి. క్రీస్తు బోధించిన మానవత్వం, పరస్పర ప్రేమ, పేదల పట్ల కరుణ వంటి విలువలను వక్తలు తమ సందేశాల్లో గుర్తు చేశారు. అతిథుల సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేయడం, పరస్పర శుభాకాంక్షలు తెలపడం వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. గ్రామంలోని అవసరమైన వారికి సహాయం చేయాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాల పై కూడా పిలుపునిచ్చారు. ప్రీ క్రిస్మస్ వేడుకలు కేవలం పండుగకే పరిమితం కాకుండా సమాజ ఐక్యతను బలపరిచే వేదికగా మారాయని పాల్గొన్నవారు పేర్కొన్నారు. వేడుకల ముగింపులో నిర్వాహకులు గ్రామ ప్రజలకు, స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాశీపురంలో నిర్వహించిన ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ.. ప్రేమ - శాంతి సందేశాన్ని అందరికీ చేరవేశాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు...

# యూటీఎఫ్ తొట్టంబేడు కమిటీ ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు






యూటీఎఫ్ తొట్టంబేడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం తొట్టంబేడు మండల మహాసభను నిర్వహించారు. అధ్యక్షులుగా ఏ.సూర్య, ప్రధాన కార్యదర్శిగా బి.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. గౌరవ సహాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, శిరీష, కోశాధికారిగా రామకృష్ణలు కూడా ఎన్నికయ్యారు. కుమార స్వామి, జి శ్రీనివాసులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై నూతన కమిటీ అవిశ్రాంతంగా పోరాడుతుందని అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు...

# నూతనంగా ఎన్నికైన ఎంపీపీ లక్ష్మీపతి రాజును ఘన సన్మానం

ప్రజాభూమిప్రతినిధి విజయపురం



నూతనంగా ఎన్నికైన ఎంపీపీ లక్ష్మీపతి రాజును మాజీ కోఆప్షన్ సభ్యులు ఏలుమలై గురువారం ఎంపీపీ స్వగ్రాహం లో ఘనంగా పూల మాల సాలువాతో సన్మానించారు. సందర్భంగా ఏలుమలై మాట్లాడుతూ స్వతంత్ర వచ్చి 78 సంవత్సరాల అవుతున్న ఇల్లత్తూర్ దళితవాడ అభివృద్ధిలో నోచుకోలేదని ఆయన వివరించారు. నేపథ్యంలో దళితవాడ యువకులు గంజాయి కి, మద్యపానానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో యువకులు, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# ఘనంగా మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు

- హాజరైన 60 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు 6 మంది ఎంపిక
- అభినందించిన విద్యాశాఖ అధికారి కాంచనమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కాంచనమ్మ, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎంవి.భారతి హాజరయ్యారు. మండల పరిధిలో జరిగిన సైన్స్ ఫెయిర్ పోటీలో వివిధ రంగాల పై విద్యార్థులు చేసిన వివిధ ప్రాజెక్టులలోని ప్రయోగాలను మండల విద్యాశాఖ అధికారి కాంచనమ్మ పరిశీలించారు. ఆయా ప్రయోగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె అభినందించారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన 6 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించడం విశేషం. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాంచనమ్మ మాట్లాడుతూ..విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, పరిశోధనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం కోసం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల స్థాయిలో మొదలై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరణాత్మక నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాలతో సహా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు సంవత్సర మంతా చదివిన చదువులో వాళ్ల పరిజ్ఞానాన్ని ప్రతిభను వెలుగు తీయడానికి ఈ సైన్స్ ఫెయిర్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవడం అభినందనీయమని మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# బడి బాటలో బాల్యం -బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి




విద్యావంతులైన పిల్లలే సమాజానికి సంస్కృతికి నిజమైన సంపద. ఆధునిక విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడం సాధ్యమవుతుంది అని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ డి.సాయి సుజాత పేర్కొన్నారు. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ కేంద్రం మరియు తిరుపతికి చెందిన ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి బిహేవియరల్ చేంజ్ కమ్యూనికేషన్ మరియు కౌన్సిలింగ్ మెళకువలు అనే అంశం పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రొఫెసర్ డి.సాయి సుజాత ముఖ్య వక్త సమాజంలో ఒక్క బిడ్డ కూడా బడికి దూరం కాకూడదని ఏ బాల్యమూ పనిలో మాడిపోకూడదని ఆమె ఆకాంక్షించారు. క్షేత్ర స్థాయిలో ప్రవర్తనా మార్పును ఎలా తీసుకురావాలో వివరిస్తూ.. కమ్యూనికేషన్ మరియు కౌన్సిలింగ్ పద్ధతుల పై



సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. శ్రీరమణ, డైరెక్టర్ – ప్రగతి ఎన్జీవో అధ్యక్షులు బాల్య వివాహాలు మరియు బాలకార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందన్నారు. వీటి నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఉమ్మడిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్.మీరా, డైరెక్టర్ – విన్స్ ఎన్జీవో క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతరం తల్లిదండ్రుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. వారి ఆలోచనా విధానంలో మార్పు తెచ్చినప్పుడే దురాచారాలను రూపుమాపడం సులభతరమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమంలో క్షేత్ర స్థాయి సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు అనుసరించాల్సిన ఆధునిక పద్ధతుల పై అవగాహన కల్పించారు. బాలల రక్షణ మరియు విద్యా హక్కుల అమలులో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ డైరెక్టర్ బి.సునంద, ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కో – ఆర్డినేటర్ కె.నారాయణ, మహిళా అధ్యయన కేంద్రం అకాడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ రమణ, డాక్టర్ రాజరాజేశ్వరి, డాక్టర్ సునీత, ప్రగతి ఎన్జీవో క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు సహాయ సిబ్బంది వరలక్ష్మి, ఉమాదేవి, భానుమతి తదితరులు పాల్గొన్నారు...

# భూ ఆక్రమణదారుల నుండి పేదల ఇళ్ల స్థలాలను కాపాడండి

## - ఆర్డీవో కార్యాలయం వద్ద బాధితులతో కలిసి సిపిఎం ధర్నా

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 13లో ఒక ఎకరా తొమ్మిది సెంట్లు భూమిలో 2013లో 32 మంది మధుసూదన్ రెడ్డి దగ్గర ఇళ్ల స్థలాలు కొనుగోలు చేశారు. నేడు లక్షలాది రూపాయలు డబ్బులు పెట్టి కొనుగోలు చేసినటువంటి బాధితులను బెదిరించి రామసుబ్బారెడ్డి అనే ఆక్రమదారుడు ఈ భూమి నాదని ఆక్రమించుకొని ఏదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నాడు. ఆ నిర్మాణాలు తక్షణం ఆపి లక్షలాది రూపాయలు డబ్బులు పెట్టి కొనుగోలు చేసినటువంటి కొనుగోలు దారులకు న్యాయం చేయాలని నేడు ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ




ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రహ్మణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే.వేణుగోపాల్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.బుజ్జి ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంత మంది ప్రభుత్వ భూములు లేదా పేదల భూములను యదేచ్ఛగా కబ్జాలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని 2013 సంవత్సరంలో 32 మంది పేదలు కూలీ నాలి చేసుకుని రూపాయి రూపాయి కూడా పెట్టుకుని తిని తినక పోగు చేసుకున్న డబ్బులను సొంత ఇంటి కల కోసం మధుసూదన్ రెడ్డి అనేటటువంటి వ్యక్తి దగ్గర 32 మంది లక్షలాది రూపాయలు డబ్బులు పెట్టి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన తర్వాత ఇల్లు నిర్మాణం చేసుకుంటున్న సందర్భంలో 2016 సంవత్సరంలో కోడూరు



ప్రాంతానికి చెందిన రామ సుబ్బారెడ్డి అనే వ్యక్తి ఈ భూమి నాది అని దౌర్జన్యంగా అక్కడికి చొరబడ్డాడు. బాధితులు 32 మంది కలిసి తిరగబడి ఈ భూమి మాది మేము డబ్బులు పెట్టి కొనుగోలు చేసినటువంటి భూమి అందరూ తిరగబడటం తో అక్కడి నుంచి రామసుబ్బారెడ్డి వెళ్లిపోయాడు. 2023 సంవత్సరంలో కొచ్చి శేషగిరి స్వామి అతను రంగ ప్రవేశం చేసి ఈ భూమి నాది నాకు టైటిల్ డిక్లేర్ అయిందని వచ్చాడు. అతనికి 32 మంది బాధితులకు మధ్య వాగ్వాదం జరిగి సెటిల్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఎప్పుడో వెళ్లిపోయిన రామ సుబ్బారెడ్డి వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు బెదిరించాడు ఆ తరువాత ఇటువైపు చూడకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఎక్కడ కొంత మంది ప్రజా ప్రతినిధుల అండతో ఈ భూమిని కాజేయాలని దురుద్దేశంతో దొంగ పత్రాలను సృష్టించి గతంలో కొనుగోలు దారులు నిర్మించిన ఇళ్లను ధ్వంసం చేసి నిరాతను నిర్మాణాలు చేపట్టాడు. బాధితులు రెవెన్యూ అధికారులను పోలీసులను ఆశ్రయించగా ఇరు వర్గాలు అందులోకి ప్రవేశించోద్దని తెలిపిన 32 మంది బాధితులను అక్కడికి పంపించకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని రామ సుబ్బారెడ్డి రౌడీలను పెట్టుకుని బాధితులు ప్రవేశించకుండా యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారని ఇరువురు పోవద్దని చెప్పినా అతను ఏ మాత్రం ఆ మాటను ఖాతరు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వెనక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. ధర్నా అనంతరం ఆర్డిఓకు బాధితులతో కలిసి సిపిఎం నేతలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలు వివరించిన తర్వాత ఆర్డీవో సానుకూలంగా స్పందించి వెంటనే రూరల్ ఎమ్మార్వోని పిలిపించి ఆ భూముల్లోకి వెళ్లి జరుగుతున్న నిర్మాణాలను తక్షణం ఆపి వేసి అతనికున్న రికార్డులను తీసుకుని రావాలని వెంటనే ఆ నిర్మాణాలను ఆపాలని తెలిపారు. ఆర్డీవోతో 32 మంది బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులుమహేష్, రమేష్, నరసింహ, రమ, చంద్రారెడ్డి, శంకర, మురగ, హరి, మోహన, సతీష్, ధరణి, వరముని తదితరులు పాల్గొన్నారు...

# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

## -ఎంపీపీ లక్ష్మీపతి రాజు

ప్రజాభూమిప్రతినిధి విజయపురం

ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసే పంటల్లో తక్కువ ఖర్చు తో ఎక్కువ లాభాలు పొందవచ్చని ఎంపీపీ లక్ష్మీపతి రాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య, రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ పార్మింగ్, కే ఏ పి రైతు పకృతి వ్యవసాయంపై సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రజిని కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్ర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ఒక ఉద్యమంల తీసుకొని వెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్ రాజు, సింగిల్ విండో అధ్యక్షులు బాబు యాదవ్, ముని భాస్కర్ రాజు, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు




# 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

## ప్రత్యేక అధికారి సత్యనారాయణ

ప్రజాభూమిప్రతినిధి – నగరి



5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ప్రత్యేక అధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి పల్స్ పోలియో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బందికి పలుసూచనలు అందజేశారు. పోలియో రహిత రాష్ట్ర లక్ష్యం కోసం ప్రజలు సహకరించాలన్నారు. 2014లో భారతదేశం పోలియో రహిత స్థితిని సాధించడం ప్రపంచ ప్రజారోగ్యంలో అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒకటన్నారు. పోలియో నిర్మూలన అనేది ఒక ప్రత్యేకమైన సంఘటన కాదని, దశాబ్దాల అంకితభావ ప్రయత్నాలతో సమకూరిన అంశమన్నారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియోకు వ్యతిరేకంగా టీకాలు వేయవలసిన అవసరం ఉందన్నారు. విద్యా, వైద్యశాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాణి, ఎంఈవో శ్రీదేవి, వైద్యులు బిందు, ఎయిళరసన్, మోహనరూప, ఏఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో పెనుమల్లంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్-వైద్యాధికారి డాక్టర్ ఎం.నాగరాజు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పేడు మండలంలోని పెనుమల్లం విలేజ్ హెల్త్ సెంటర్ లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు పాపా నాయుడు పేట పిహెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎం.నాగరాజు తెలిపారు. ముందుగా క్యాన్సర్



వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జి.లావణ్య, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, సెక్రటరీ హరికృష్ణ, స్థానిక నాయకుడు నిరంజన్ బాబునాయుడు, కె.మునికృష్ణ, డి.సుబ్రమణ్యం నాయుడు, పిహెచ్ ఎన్ ఎ.మంజులాదేవి, ఎంఎల్ హెచ్ పి ఎం.కవితా కుమారి, ఏఎన్ఎంలు జి.కుసుమ కుమారి, ఎం.తులసి పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# సత్యమేవ జయతే - న్యాయమే గెలిచింది

## -కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి - తలపా దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా. దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసులో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, పై అక్రమంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన వ్యాజ్యని న్యాయ స్థానం తప్పుడు కేసుగా అభివర్ణిస్తూ కొట్టు వేసిన సందర్భంగా బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు. తలపా. దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలు గొంతునొక్కడవే పనిగా పాలకపక్షం వ్యవహరించడం సమంజసం కాదని నేడు సత్యమే గెలిచిందని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాభిక్షం మేరకు అధికారం చేపడుతుందని దేశ రాజకీయాల్లో మచ్చలేని కుటుంబం గాంధీల కుటుంబమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ముని కృష్ణయ్య, నాగరాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు...

# మరో మైలు రాయిని అధిగమించిన శ్రీసిటీ - వీఆర్వీ పరిశ్రమ

## -ఈజిప్ట్‌కు భారీ లిక్విడ్ నైట్రోజన్ ట్యాంక్ ఎగుమతి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ యూఎస్ఏ చార్ట్ ఇండస్ట్రీస్ కు చెందిన వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, అత్యాధునిక క్రయోజెనిక్ సాంకేతికతతో తయారైన భారీ లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఈజిప్ట్‌లోని ప్రముఖ సంస్థ ఎయిర్ లిక్విడ్‌కు ఎగుమతి చేయడం ద్వారా మరో ప్రధాన మైలు రాయిని అధిగమించింది. 531 కిలో లీటర్ల సామర్థ్యం, 168 టన్నుల బరువు, సుమారు 39 మీటర్ల పొడవు, 5.45 మీటర్ల వ్యాసం కలిగిన ఈ ట్యాంక్ క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో అత్యున్నత ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ భారీ నిర్మాణాన్ని చెన్నై పోర్ట్‌కు తరలించేందుకు ప్రత్యేక మల్టీ – యాక్సిల్ లాజిస్టిక్స్‌ను వినియోగించారు. ఈ ఎగుమతిని ‘మేక్ ఇన్ ఇండియా’ కార్యక్రమానికి గొప్ప విజయంగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్రపంచ స్థాయి క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో విఆర్వి ప్రతిభను ఇది మరింత బలపరుస్తుందని అన్నారు. శ్రీసిటీలో మొట్ట మొదటి కంపెనీగా అడుగుపెట్టిన వి.ఆర్.వి స్థానిక మరియు అంతర్జాతీయ స్థాయిలో ఏరోస్పేస్, హెల్త్‌కేర్ వంటి కీలక రంగాలకు తమ ఉత్పత్తులను సరఫరా చేసే గ్లోబల్ సంస్థగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. ఇస్రోతో భాగస్వామ్యం, కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను కాపాడే ఆక్సిజన్ మౌళిక వసతుల సరఫరా వంటి ఘన చరిత్ర కలిగిన వి.ఆర్.వి తాజా ఎగుమతితో క్రయోజెనిక్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది...





# నకిలీ సిబిఐ ఆఫీసర్ పేరుతో బెదిరింపులు

## ఎస్.బి.ఐ బ్యాంక్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన సైబర్ మోసం

ప్రజాభూమి నెరవిభాగం - తిరపతి



తిరుపతి జిల్లా తిరుపతి నగరంలోని ఎస్.వి.యు క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒ సీనియర్ సిటిజెన్‌ను లక్ష్యంగా చేసుకొని నకిలీ సిబిఐ అధికారి పేరుతో సైబర్ నేరగాళ్లు బెదిరింపులు. తిరుపతిలో నివసిస్తున్న 66 సంవత్సరాల రిటైర్డ్ టీచర్‌కు ఫోన్ చేసిన ఒక వ్యక్తి, తాను సి.బి.ఐ అధికారినని చెప్పుకొని ఫిర్యాదు దారి ఫోన్ నంబర్ ద్వారా బెంగుళూరులో మహిళలకు అనుచిత సందేశాలు పంపించారని దీని పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని భయపెట్టాడు. వెంటనే బెంగుళూరుకు రావాలని చెప్పి మానసికంగా ఇటీవల ఒత్తిడికి గురి చేశాడు. మీరు నిర్దోషి అని నిరూపించుకోవాలంటే డబ్బులు డిపాజిట్ చేయాల్సిందే అంటూ నమ్మబలికిన సైబర్ నేరస్థుల మాటలను విశ్వసించిన ఫిర్యాదుదారు. ఇప్పటికే రూ.40 లక్షలు వివిధ సైబర్ నేరస్థుల ఖాతాల్లో జమ చేశాడు. అనంతరం మరింత మొత్తాన్ని ఆర్.టి.జి.ఎస్ ద్వారా పంపించేందుకు తిరుపతిలోని ఇస్కాన్ బ్రాంచ్ ఎస్.బి.ఐ బ్యాంక్‌ను సంప్రదించాడు. ఇంత పెద్ద మొత్తాన్ని ఇతర రాష్ట్రాల ఖాతాలకు పంపించడానికి గల కారణం పై అనుమానం వ్యక్తం చేసిన ఎస్.బి.ఐ బ్యాంక్ అధికారులు శ్రీలీలా కృష్ణ, మరియు ఫిర్యాదు దారుని వివరంగా ప్రశ్నించారు. మోసగాళ్లు సృష్టించిన భయం కారణంగా ఫిర్యాదు దారు నిజం చెప్పేందుకు తొలుత వెనుకంజ వేసినప్పటికీ ఇది డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కావచ్చని గ్రహించిన బ్యాంక్ అధికారులు వెంటనే లావాదేవీని నిలిపివేసి ఫిర్యాదు దారుని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. దీంతో ఫిర్యాదు దారు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు నమోదు చేశాడు. ఈ ఘటనలో ప్రో - యాక్టివ్‌గా వ్యవహరించిన బ్యాంక్ అధికారులను ఎస్.వి.యు క్యాంపస్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రామయ్య, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ప్రజలకు ముఖ్య సూచనలు జారీ చేశారు. సిబిఐ, ఈడి పోలీస్ లేదా కోర్టులు ఎప్పుడూ వాట్సప్ వీడియో కాల్ ద్వారా విచారణ చేయవని "డిజిటల్ అరెస్ట్" అనే పదం పూర్తిగా నకిలీదని స్పష్టం చేశారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని తెలియని యాప్‌లు ఇన్‌స్టాల్ చేయవద్దని ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చిన వెంటనే కాల్ కట్ చేసి కుటుంబ సభ్యులు, బ్యాంక్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ మోసం అనుమానం ఉంటే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

# ఈశ్వరవాక ఆర్‌బీకేలో రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణి

## -రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

బిద్విత్వ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన పంటలు రైతుల పక్కన నిలిచిన మారం రెడ్డి జనార్దన్ రెడ్డి తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలో ద్విత్వ తుఫాను రైతులపై పడిన భారాన్ని ఎవరూ పట్టించుకోకపోయినా ఒకరు మాత్రం నిశ్శబ్దంగా,నిస్వార్థంగా రైతుల పక్కన నిలిచారు. తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారం రెడ్డి జనార్దన్ రెడ్డి.తుఫాను తర్వాత పంటలు నేలమట్టమై,రైతుల కళ్లలో ఆందోళన నిండిన సమయంలో,జనార్దన్ రెడ్డి ఈశ్వరవాక రైతు భరోసా కేంద్రం పరిధిలోని ప్రతి రైతు పొలంలోకి స్వయంగా వెళ్లి నష్టాన్ని పరిశీలించారు.మట్టిలో మునిగిన వరి,వాడిపోయిన పంటలు,నిలిచిపోయిన ఆశలు అన్నింటినీ దగ్గరగా చూసి రైతుల బాధను పంచుకున్నారు.పంట నష్టాన్ని కేవలం చూసి వెళ్లిపోకుండా, ప్రతి రైతు పరిస్థితిని అంచనా వేసి ప్రభుత్వానికి పూర్తి నివేదిక పంపించారు.రైతులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా,నష్టపోయిన రైతుల భుజానికి భరోసా చేతిని ఉంచారు.అంతటితో ఆగకుండా, రైతుల పునరుద్ధరణ కోసం 80% సబ్సిడీతో కేఎన్ఎం రకం విత్తనాలు అందజేయడం ఆయన రైతు అధికార ప్రతినిధి పదవికి నిలువెత్తు నిదర్శనమైంది.మాటల్లో కాదు, పనుల్లోనే రైతుల పక్షాన నిలిచిన నాయకుడిగా ఆయన పేరు గ్రామాల్లో మారుమ్రోగింది.ఇదే నిజమైన రైతు అధికార ప్రతినిధి మా బాధలో మాతోపాటు నిలిచిన మనిషి అంటూ రైతులు హర్షం వ్యక్తం చేశారు.తుఫాను దెబ్బతో కూలిన పంటల మధ్య, రైతుల మనసుల్లో మాత్రం ఆశ మొలకెత్తింది అది మారం రెడ్డి జనార్దన్ రెడ్డి చేసిన సేవ వల్లే.ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదవరం అటవీ పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఒక స్మగ్లర్ అరెస్టు

## ద్విచక్ర వాహనాన్న సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్-ఆర్ఎస్ఎస్టీఎఫ్



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఆదవరం అటవీ పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లరును టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఎఆర్ఎస్ఐ కే.మహేశ్వర నాయుడు టీమ్ స్థానిక ఎఫ్బీఓపి. దామోదరరావుతో కలసి చెల్లూరు డ్యాం నుంచి బుధవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు ఆదవరం అటవీ ప్రాంతంలోని తీర్థాలపాల కోన వద్దకు చేరుకోగా అక్కడ కొంత మంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించి చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా వారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి పారిపోసాగారు. పోలీసులు ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కర్నాటకకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ పరిసరాల్లో వెతకగా ఆరు ఎర్రచందనం దుంగలు, ఆ వ్యక్తి ఉపయోగించిన ద్విచక్ర వాహనం కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని పట్టుబడిన వ్యక్తితో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వ్యక్తిని డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

# లింగారెడ్డి అమ్మృతమ్మకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

## - ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న దొరవారిసత్రం మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం



దొరవారిసత్రం మండలం ఆనేపూడి గ్రామంలో తెలుగుదేశం నాయకులు లింగారెడ్డి మురళీకృష్ణరెడ్డి ఆయన సోదరుడు ప్రముఖ కాంట్రాక్టర్ లింగారెడ్డి హరేరామ్ రెడ్డి ల తల్లి స్వర్గీయ ఆనేపూడి చంద్రరెడ్డి శ్రీమతి అమృతమ్మ బుదువారం మృతిచెందారు.అనేపూడి తెలుగుదేశం నాయకులు మురళిరెడ్డికు మాతృ వియోగం అని విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గురువారం ఉదయం ఆనేపూడి గ్రామానికి విచ్చేసి అమృతమ్మకు నివాళి అర్పించి ఆమె కుమారులు మురళీకృష్ణ రెడ్డి, హరేరామ్ రెడ్డి లకు తమ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట లాయర్ సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, దొరవారిసత్రం మండలం అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గోను జకరయ్య, సీనియర్ నాయకులు ఉచ్చూరు శీనయ్య, పూలతోట సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, శింగనాల్తూరు చంద్రయ్య నాయుడు, జాన్ రమేష్, పూలతోట మాజి ఎంపిటిసి కొణతం కిషోర్, తెలుగుదేశం నాయకులు వంకా రాధయ్య(ఆనేపూడి), బత్తెయ్య(ఆనేగొట్టం), తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి తొలగింపులు ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముందస్తు నోటీసులు ఇచ్చిన విగ్రహాలు, ఆలయాలతో పాటు పలు కట్టడాల తొలగింపును గురువారం నుంచి అధికారులు ప్రారంభించారు. తహసీల్దార్ రవికుమార్, సీఐ మల్లికార్జున్, జాతీయ రహదారి అధికారులు పోలీసు బలగాలతో ఉదయం నుంచే తొలగింపులను ప్రారంభించారు. నేత్రదేవత ఆలయ ఆర్చి, కాకవేడు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రహరీగోడ, వీకేఆర్ పురం వద్ద గల ఓంశక్తి ఆలయ ప్రహరీ, నత్తం కండ్రి వద్ద గల శక్తి ఆలయ ప్రహరీలు, బస్ షెల్టర్లను ప్రొక్లయిన్‌లు, ఇతాచీలు, క్రేన్‌ల సాయంతో తొలగించేశారు. కీళపట్టు వద్ద ఉన్న ఆంజేయ స్వామి ఆలయ తొలగింపులో నిర్వాహకులు ఆలయంలోని వస్తువులు పూర్తి తీసుకోలేదని నాలుగు రోజులు సమయం ఇస్తే వస్తువులు తీసుకొని భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని అలాగే పెకలించి మరో ప్రాంతంలో ఏర్పాటుచేసుకుంటామని తహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. దీంతో వారికి నాలుగు రోజుల సమయంను అధికారులు కేటాయించారు. మిగిలిన నిర్మాణాల తొలగింపును జాతీయరహదారి అధికారులు చకచకా కానిచ్చేశారు.



# చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిని సత్కరించిన నేతలు



ప్రజాభూమిప్రతినిధి విజయపురం

చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డిని పుత్తూరులో గురువారం ఆయన నివాసంలో విజయపురం మండలం టిడిపి మాజీ అధ్యక్షులు దశరథ రాజు, చిత్తూరు పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కపిల్ పూలమాల శాలువాతో సత్కరించారు. రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి పురుషోత్తం గజమాలతో సత్కరించారు. మండలం నుండి పలువురు టీడీపీ నాయకులు ఆయన్ను శాలువాతో సత్కరించారు

# కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం

## - ఓటర్ల జాబితాలో మార్పులు చేసుకోవచ్చు
## - సమావేశంలో తహసిల్దార్ రాజశేఖర్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చని సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. గురువారం సత్యవేడు లోని తహసిల్దారు కార్యాలయంలో ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు రాజశేఖర్ మాట్లాడుతూ కొత్త ఓటర్లు నమోదు చేసుకునే వారి వయస్సు 18 సంవత్సరాలు పూర్తయిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఫారం 6 దరఖాస్తు పూరించి కొత్త ఓటర్లను నమోదు చేయించాలన్నారు. అలాగే ఫారం 7 దరఖాస్తు ద్వారా మృతి చెందిన వారు, వివాహం అయిన తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారిని గుర్తిస్తే తొలగిస్తామన్నారు. దీంతో పాటు ఫారం 8 ద్వారా ఓటర్లు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ 2025 మ్యాపింగ్ జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగానే 2002 నుంచి 2025 వరకు ఓటర్ల జాబిత మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఏడు మండలాలకు సంబంధించి 46 శాతం మ్యాపింగ్ పూర్తయినదన్నారు. ఓటర్ల జాబితాలోనే ఓటర్ల పిల్లల్ని కూడా మ్యాపింగ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు దిలీప్, దయ, వీఆర్వో జగదీష్, కంప్యూటర్ డేటా ఏంటి ఆపరేటర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తిరుపతిలో జరిగే శ్రామిక ఉత్సవ్ సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయండి

## -:కే.వీ చౌదరి పిలుపు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో తిరుపతిలో డిసెంబర్ 19 నుండి 21వ తేదీ వరకు బొంతా లమ్మ గుడి దగ్గర ఉన్న వినాయక సాగర్ లో సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్న శ్రామిక ఉత్సవ్ సాంస్కృతిక కార్యక్రమాల బ్రోచర్ ను శ్రామిక ఉత్సవ్ కమిటీ కార్యవర్గంప్రధాన అధ్యక్షులు కె.వి చౌదరి, కార్యదర్శి ఎం. నాగార్జున, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి .సుబ్రమణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక కళలను ప్రదర్శించడానికి అన్ని రకాల కళాకారులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. మరుగున పడుతున్న సాంస్కృతిక కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శుక్రవారం నిర్వహిస్తున్నటువంటి సాంస్కృతిక ఉత్సవాలలో పాటలు, దేశభక్తి గీతాలు, అభ్యుదయ పాటలు, నాటికలు, కూచిపూడి నాట్యం, మిమిక్రీ, నృత్యాలు తదితర కళలను ప్రదర్శిస్తారని అన్నారు . ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు, కళాకారులు, కార్మికులు , ఉద్యోగులు, యువత, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

# తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయానికి క్యాష్ కౌంటింగ్ మిషన్ విరాళం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మా వతీ అమ్మవారి ఆలయానికి కెనరా బ్యాంక్ ప్రతినిధులు గురువారం క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను విరాళంగా అందజేశారు. భక్తుల నుంచి హుండీల ద్వారా వచ్చే నగదు లెక్కింపు ప్రక్రియను మరింత వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడనుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు కెనరా బ్యాంక్ ప్రతినిధులు అధికారికంగా అందజేశారు. భక్తుల విరాళాలను సులభంగా లెక్కించి సమయాన్ని ఆదా చేయడంతో పాటు సిబ్బంది పై ఉండే పని భారం తగ్గించడంలో ఈ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. కెనరా బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతలో భాగంగా ఆలయానికి ఈ క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను విరాళంగా అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తుల సేవకు తమ వంతు సహకారం అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ మునిచెంగల్ రాయలు, ఇతర ఆలయ అధికారులు, కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు...



# గూడూరును జిల్లా చేసేంత వరకూ పోరాటం ఆగదు

## 3వ రోజుకు చేరిన జేఏసీ దీక్షలు

## దీక్షల్లో కూర్చున్న జేఏసీ నాయకులు మరియు దివ్యాంగుల ఫెడరేషన్ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట





తిరుపతి జిల్లా కోట క్రాస్ రోడ్ నందు రిలే నిరాహార దీక్షలో జేఏసీ సభ్యులు మరియు దివ్యాంగుల ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ..గూడూరును జిల్లా చేసేంత వరకూ పోరాటం ఆపేది లేదని జేఏసీ నాయకులు మరియు దివ్యాంగుల ఫెడరేషన్ సభ్యులు స్పష్టం చేశారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలి కాని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలన్న డిమాండ్ తో కోట క్రాస్ రోడ్ నందు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు గురువారం 3వ రోజుకు చేరుకున్నాయి. 3వ రోజు దీక్షల్లో దివ్యాంగుల ఫెడరేషన్ సభ్యులు కూర్చున్నారు. దీక్షల్లో కూర్చున్న వారికి నల్ల కండువాలు కప్పి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట, వాకాడు, చిట్టమూరు, జేఏసి కన్వీనర్ పునాబాక.జనార్దన్ మరియు మిజురు.మాధవ్ మాట్లాడుతూ.. ఎన్నికలకి ముందు చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో కూర్చున్న దివ్యాంగుల ఫెడరేషన్ సభ్యులుకు అభినందనలు తెలిపారు. అన్ని వసతులు, వనరులు ఉన్న గూడూరును జిల్లా చేయాలన్నారు. గూడూరుకు నెల్లూరు జిల్లాతో ఎంతో అనుబంధం ఉందని జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఎంతో అనుకూలంగా ఉందని తెలిపారు. గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల వంద కిలో మీటర్ల పైగా దూరం ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ పునబాక జనార్ధన్, కో – కన్వీనర్ డాక్టర్ ఉయ్యాల. రామకృష్ణారావు, సెక్రటరీ మిజూరు మాధవ్, కోశాధికారి జమ్మి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పారా.హేమంత్ కుమార్ శర్మ, ఆర్గనైజర్ సెక్రెటరీ మీజూరు.మల్లికార్జునరావు మరియు దివ్యాంగులు దివ్యాంగుల ఫెడరేషన్ గూడూరు ఇంచార్జ్ గూడూరు.కృష్ణ, ఫెడరేషన్ కోట మండలం అధ్యక్షులు వల్లమేటి సుధీర్ కుమార్, మహిళా అధ్యక్షురాలు నల్లతూరు.చెల్లమ్మ, జనరల్ సెక్రెటరీ జి.నితీష్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఉప్పల కోటయ్య, ట్రెజరర్ చింతల శ్రీనివాసులు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్. పరశురామయ్య, బి.హరీష్, పి.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు...

# జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే డా.నెలవల. విజయశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని కాపులూరు జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాపులూరు జడ్పీ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు.చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ కి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు చలం బాబు, ఉపాధ్యాయులు రుద్రకుమార్ పలువురు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు పరచాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణంలో చిన్నపాటి వర్షానికి రెండడుగులు లోతు నీళ్లు నిలిచిపోతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో భారీ స్థాయిలో నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాపులూరు జడ్పీ హైస్కూల్ లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు...

# వేయి మంది పేదలకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ పుట్టిన రోజు పురస్కరించుకొని గురువారం రుయా ఆసుపత్రి వద్ద శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు వేయి మంది పేదలకు, రోగులకు అన్నదానం చేశారు. జేబీ శ్రీనివాస్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని శ్రీతాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ తెలిపారు. జేబీ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందమయంగా జీవితాన్ని గడపాలని భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి కో– ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు.మురళీ కృష్ణారెడ్డి,నైనార్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తోట.వాసుదేవ్ రాయల్, చేతుల మీదుగా ప్రారంభించారు. జేబి శ్రీనివాస్ పేరిట భారీ కేకును కట్ చేసి రోగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో యం.రఘురామ్, సుబ్బు యాదవ్, ఎస్.వియం శ్రీధర్, ఎయిర్ టెల్ విజయ్, ఆముదాల వెంకటేష్, రూపేష్, రంజిత్, శంకర్ యాదవ్ లు పాల్గొన్నారు...

# భాష, గణిత సామర్థ్యాలు పెంపొందించండి

### -క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల చియ్యవరంను క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి.ఎఫ్.ఎల్.ఎన్ 75 రోజుల కార్యక్రమంలో భాగంగా 9వ రోజు పాఠశాలలో విద్యార్థులు అన్ని తరగతులు గ్రూపుల వారీగా విభజన చెంది ఉన్నారా.. మధ్యాహ్నం నుండి విధిగా భాషా సామర్థ్యాలు, గణిత సామర్థ్యాల యాక్షన్ ప్లాన్ వారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను పరీక్షించి తెలుసుకొని సంతృప్తి వెలిబుచ్చారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మెరుగైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ధన శేఖర్, ఉపాధ్యాయులు సుహాసిని, గంగారావు, రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు...

# ఆరోగ్యంగా ఉండేందుకు ధ్యానం ఎంతో అవసరం

### 21న క్యూఆర్ కోడ్ ద్వారా ప్రతి ఒక్కరు పేర్లు నమోదు చేసుకోవాలి

### స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని పారిశ్రామికవేత్త పోనక శివకుమార్ రెడ్డి నివాసంలో రామచంద్ర మిషన్ సభ్యులతో స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ కలసి ఈ ప్రపంచ ధ్యాన దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ..దాజీతో ఆన్లైన్లో ధ్యానం చేసే అవకాశం ఈ నెల 21వ తేదీన వస్తోందని ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా పేర్ల నమోదు చేసుకోవాలని కోరారు. తాను కూడా ధ్యానం చేసేందుకు పేరు నమోదు చేసుకున్నానని తెలిపారు. ధ్యానం చేయడం ద్వారా చెడు ఆలోచనలు పోతాయని మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా పేర్లను నమోదు చేసుకుని ధ్యానం చేయాలని పిలుపునిచ్చారు. అందరూ బాగుండాలి..అందులో మనం ఉండాలని ఆలోచనతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇంట్లో కూర్చునే ధ్యానం చేయవచ్చని అందరూ మంచి సమాజానికి కృషి చేయాలని దేవసేనమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో మెడిటేషన్ ట్రైనర్ రాజేంద్రకుమార్, నరేష్, జాఫర్ అలీ, రజినీకాంత్, శశికళ, లక్ష్మి, హర్షిత తదితరులు పాల్గొన్నారు...

# 5.30 లక్షల విలువ గల 8 సీట్ల కెపాసిటీ గల బ్యాటరీ వాహనం విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు శ్రీ పాండురంగ మితంతయ, జనరల్ మేనేజర్, కెనరా బ్యాంకు వారు రూ.5.30 లక్షల విలువ గల 8 సీట్ల కెపాసిటీ గల బ్యాటరీ వాహనంను శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టేసాయి ప్రసాద్ ద్వారా దేవస్థానమునకు విరాళంగా అందజేయమైనది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ తో పాటు త్రివేణి మేనేజర్ వి.రామ మోహన్, డివిజనల్ మేనేజర్ కే. సువర్ణ కృష్ణ, శ్రీకాళహస్తి కెనరా బ్యాంకు బ్రాంచ్‌సీనియర్ మేనేజరు ఎం.త్రివేణి, మేనేజర్ శ్రీనివాస్,దేవస్థానం ఎక్స్యూటీ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ప్రోటోకాల్ ఏఈవో మోహన్ పాల్గొన్నారు...

# కాపులూరు జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తా-ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్



నాయుడుపేట మండలంలోని కాపులూరు జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాపులూరు జడ్పీ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు చలం బాబు, ఉపాధ్యాయులు రుద్రకుమార్ పలువురు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణం లో చిన్నపాటి వర్షానికి రెండడుగులు లోతు నీళ్లు విడిచిపోతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు.ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో భారీ స్థాయిలో నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. అలాగే మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపులూరు జడ్పీ హైస్కూల్ లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రైతులకు వరి విత్తనాలు పంపిణీ



ప్రజభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు.... మండల కేంద్రమైన వాకాడులో ఒకటవ సచివాలయంలోని గురువారం ఏవో దీప ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధు రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ద్విత్వ తుఫాన్ కు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 80% రాయితీతో కేఎన్ఎం 16 38 రకం వరి విత్తనాలను అందించడం అభినందనీయమన్నారు, తుఫాను బాధితులకు,రైతులు కు,డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,మొదటి విడతగా మండలమునకు 670 క్వింటాళ్లు వరి విత్తనాలు వచ్చాయని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు నందగోపాల్ రెడ్డి,నెల్లూరు సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భార్గవ్,గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల పై రైతులకు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు.... భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు.గురువారం మండల పరిధిలోని నెల్లిపూడి, బాలిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపూడి రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక ఆహార భద్రతను ఆరోగ్య భద్రతను కలిగిస్తాయని తెలియజేశారు.బాలిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారి కే శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుందని తెలియజేశారు, వాకాడు వ్యవసాయ శాఖ అధికారిని దీప మాట్లాడుతూ ఖరీఫ్ 2025లో రైతులు తమ పొలాలలోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షలకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాలు కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులు వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడే సంస్థకు మొదటి పౌరుడు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

వినియోగదారుడే మన సంస్థకు మొదటి పౌరుడని, వారిని అభిమానించడం మన కర్తవ్య ధర్మమని విద్యుత్ శాఖ సీజీఎం మురళి అన్నారు. సీఎండీ లోహిత్ శివకుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్వీజీ కళ్యాణ మంపడంలో వినియోగదారులతో తొలిపలకరింత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీర్లు, అధికారులు, ఉద్యోగులు, బిల్ కలెక్టర్లతో మాట్లాడుతూ వినియోగదారులు సమస్యలపై ఫోన్ చేస్తే తొలి పలకరింత 'నమస్తే ఏపీ ఎస్పీడీసీఎల్ సార్', నమస్తే ఏపీఎస్పీడీసీఎల్ మేడమ్' అని సంబోధించాలని ఆదేశించారు. ఈ తొలి పలకరింత ఎస్ఈ నుంచి షిఫ్ట్ ఆపరేటర్ వరకు పాటించాలని సూచించారు. వినియోగదారులు తెలిపే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం క్రిష్ణారెడ్డి, ఎస్ఈ ఇస్మాయిల్, ఈఈ సురేష్కుమార్, నగరి డీఈఈ ప్రభాకర్, ఏఈలు

# ఘనంగా ధనుర్మాస భజనలు

ప్రజాభూమిప్రతినిధి – నగరి

పట్టణ పరిధిలో గోవిందమాల భక్త బృందం వారిచే ధనుర్మాస భజనలు వైభవంగా జరుగుతున్నాయి. వేకువ జామునే ఆలయ ధీపాన్ని చేపబట్టి మాడవీధుల్లో గోవింద నామ సంకీర్తనలను ఆలపిస్తూ గోవిందమాల భక్త బృందం వారు సంచరిస్తున్నారు. మాడవీధుల ప్రదక్షిణ అయిన అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత కరియమాణిక్య స్వామి ఆలయంలో భజనలు చేసి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరిస్తున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఇలా పూజలు చేస్తున్నట్లు గురుగోవింద బాలాజీ తెలిపారు.



ప్రజాభూమి
జనరల్
శుక్రవారం, డిసెంబరు 19, 2025


# దేశానికే ఆదర్శం స్మార్ట్ కిచెన్ విధానం



## స్మార్ట్ కిచెన,స్మార్ట్ హెల్త్,స్మార్ట్ చిల్డ్రన్,స్మార్ట్ న్యూట్రిషన్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు అభినందనలు

ప్రజాభూమి, కడప సిటీ:
వైయస్సార్ కడప జిల్లా లో వి నూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానంను 5వ క లెక్టర్ల కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లాలో చేపట్టి న స్మార్ట్ కిచెన్ విధానం దేశాని కే ఆదర్శంగా కలదని,ఈ విధానాన్ని అమలు చేస్తున ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. అమరావతిలో రెండు రోజుల పాటు జరుగు తున్న 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లోగురువారం రెండో రోజు బెస్ట్ ప్రాక్టీసెస్ సక్సెస్ స్టోరీలపై ప్రజెం టేషన్ ఆరు జిల్లాల కలెక్టర్లు ఇ చ్చినారు. వాటిలో చెరుకూరి శ్రీధర్ ఇచ్చిన ప్రజెంటేషన్ జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తు న్న స్మార్ట్ కిచెన్ విధానంలో భాగంగా136 పాఠశాలల్లో 10,32 2 విద్యార్థులకు ఐదు స్మార్ట్ కి చెన్ ల ద్వారా నాణ్యమైన, రు చికరమైన పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజన పథకంను అమలు చేస్తున్నామన్నారు. పౌష్టికాహారం విద్యార్థులకు వేడిగా,రుచి గా అందించేలా ఈ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాన్ని చేపట్టామని,ప్రతి మండలానికీ ఓ స్మార్ట్ కిచెన్ పెట్టి పాఠశాలలకు మధ్యాహ్న భోజనంఅంది స్తున్నామని,స్మార్ట్ కిచెన్ కోసం 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్,బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామ ని వివరించారు.

సెంట్రల్ కంట్రో ల్ రూమ్ ద్వారా స్మార్ట్ కిచెన్ విధానాన్ని పర్యవేక్షించడం జరుగు తుందని,ప్రస్తుతం కడప లో 5 స్మార్ట్ కిచెన్లున్నా యని, ఈ స్మార్ట్ కిచెన్ విధానం నందు మోడ్రన్ కిచెన్ ఏర్పాటు చేసి వంట సిద్ధం చేసే వారు కూడా పూర్తి వ్యక్తిగత పరిశుభ్రత ఉం డేలా వారికి డ్రెస్ కోడ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా నిర ంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.10ఎండియు వాహ నాల ద్వారా పాఠశాలలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నామని,ఐఎస్ఓ 9001స ర్టిఫికే షన్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికేషన్ తో పాటు రెగ్యులర్ గా ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ను ప రిశీలిం చడం జరుగు తుందని వి వరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుకరించే రైతు ల నుండి మధ్యాహ్న భోజనం పథకమునకు అవసరమైన వ స్తువులను ప్రొక్యూర్మెంట్ చే స్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటుచేయబోతున్నామని,ఈ స్మార్ట్ కిచెన్ విధానం బాగు ందని డిప్యూటీ సీఎం పవన్ క ళ్యాణ్ ప్రొత్సహించారు అని అ యనతెలి పారు.

ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడు మాట్లా డుతూ వై ఎస్ ఆర్ కడప జిల్లా లో చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే ఆదర్శంగా మారిం దని, స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈవి ధానాన్ని తీర్చిదిద్దాలని తెలిపా రు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్కిచెన్లను సందర్శించా లని, స్మార్ట్ కిచెన్ ద్వారా తాజా, రుచికరమైన ఆహా రం అందిం చటం, న్యూట్రిషనిస్టుల సహకారం తీసుకోవటం మంచి ఆలోచన అన్నారు.నాచురల్ ఫార్మింగ్ను కూడా దీనికి ఇంటిగ్రేషన్ చేయ టం చాలా బాగుందని స్మార్ట్ కి చెన్ కు సర్టిఫికేషన్ కూడా తీ సుకోవటం అభినందనీయమని ,టీటీడీ తరహా లోనే తనిఖీ వ్య వస్థ ఉండాలన్నారు.రైతు బ జార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలి, సర్టిఫికేష న్ తో పాటు డోర్ డెలివరీ వ చ్చేలా ఉండాలి అన్నారు.స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందిం చాలని,కడపలోని అన్ని స్కూళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్ష లు నిర్వహించా లన్నారు.రా ష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్మాట్లాడుతూకడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు చూ పించామని, ఆయనకు స్మార్ట్ కిచెన్ విధానం నచ్చింది అన్నా రు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహా రం అందించేలా చర్యలు తీసు కుంటున్నామని, స్మార్ట్ కిచెన్ ల నిర్మాణం కోసం జిల్లాలలో భూ ములను పరిశీ లించాలని ఆ యన తెలిపారు.

సుపరిపాలన, సుస్థిర అభివృద్ధి, సంక్షేమం..

# ప్రజలకు అందించడంలో కలెక్టర్ల పాత్ర కీలకం



### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రివర్యుల సూచనల ప్రకారం అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్”


### 5వ కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో
సుపరిపాలన సుస్థిర అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు అందించడంలో కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.ఈనెల 17 మరియు 18 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అధ్యక్షతన అమరావతిలో జరిగిన 05వ కలెక్టర్ల సదస్సులో రెండవ రోజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర జల వనరులు, స్వర్ణాంధ్ర 2047లో 10 సూత్రాలు, ఈ-ఆఫీస్, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, పారిశ్రామిక అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాలు, నైపుణ్య అభివృద్ధి, రెవెన్యూ శాఖ, శాంతి భద్రతలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిమాట్లాడుతూ... సుపరి పాలన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు సంక్షేమం అజెండాగా కలెక్టర్లు చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ ను తిరిగి తీసుకురాగలిగామని, 21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, పి పి పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని సీట్లు పెరుగుతాయని ఫీజు మాత్రం పెరగదని స్పష్టం చేశారు. గత 18 నెలల్లో ద్రవ్యవేల్బణాన్ని తగ్గించ గలిగామని, నేరాల రేటును తగ్గించగలిగామని, సారా తయారీని అరికట్టగలిగామని, తిరుమల ప్రసాదంలో నాణ్యత తీసుకొచ్చామని పేర్కొన్నారు. కలెక్టర్లు మరియు ఎస్పీలు జిల్లాల్లో జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పలు జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ ఇతర జిల్లాలు కూడా అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు.

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ లక్ష్యంగా చేసుకొని పాలన సాగించాలన్నారు.ఉత్తమ ఆచరణలు విజయ గాథలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. స్వర్ణాంధ్ర 2047లో 10 సూత్రాలపై సమగ్ర చర్చ అనంతరం ముఖ్యమంత్రివర్యులు జిల్లా కలెక్టర్లకు వివిధ సూచనలు చేశారు. స్వర్ణాంధ్ర దిశగా ప్రతి శాఖకు స్పష్టమైన రోడ్డు మ్యాప్ సిద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో జీవన ప్రమాణాల మెరుగుదల, ఆర్థిక అభివృద్ధి, పెట్టుబడిల ఆకర్షణ, నైపుణ్య అభివృద్ధి, పేద రహిత సమాజం సాధన మరియు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేయడం, ఫలితాల ఆధారిత పాలనను అమలు చేయాలని సూచించారు. పరిపాలనలో సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులకు విలువలు నేర్పడంతో పాటు క్రీడలు కూడా నేర్పించాలని సూచించారు.

సాగునీటి చెరువులలో ఆక్రమణలు ఉంటే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాకాలం పూర్తయ్యే లోగా అన్ని చెరువులను పూర్తిగా నీటితో నింపాలని సూచించారు. కాస్ట్ ఆప్టిమైసేషన్ ఫ్యూయల్ మరియు ఎనర్జీ పై సమీక్షిస్తూ డీజిల్ పెట్రోల్ వంటి ఇంధనాల ధరలు తగ్గిన ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పీఎం కుసుం పథకం ఎక్కువ మంది రైతులు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక ఉత్పత్తి ప్రత్యేకంగా ఉండాలని తద్వారా ఎమ్మెస్ ఎమ్మెల్యేలకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. 2029 కల్లా అక్షర ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్పటినుండి ఇప్పటివరకు 4.8 లక్షలు ఉద్యోగాలు కల్పించామని 20 లక్షల ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించాలని, కలెక్టర్లకు సూచించారు. అనంతరం శాంతిభద్రతలపై సమీక్షిస్తూ కలెక్టర్లకు మరియు ఎస్పీలకు ముఖ్యమం త్రివర్యులు మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యమంత్రి వర్యుల దిశా నిర్దేశం మేరకు అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్ని శాఖల జిల్లా అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సారథ్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్ని దానాల కల్లా రక్తదానం గొప్పదని, అత్యవసర పరిస్థితులలో ఉన్న గర్భని స్త్రీలకు , ప్రమాదాల సంభవించినప్పుడు, రక్తహీనత ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలు అవుతామని తెలిపారు. అనంతరం యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ డా. సుధాకర్ మాట్లాడుతూ కళాశాల నుండి 25 మంది విద్యార్థులు రక్తదానం చేయడం లో చురుగ్గా పాల్గొన్నారని, ఇటువంటి దానం సహజ పునరాభి వృద్ధికి తోడ్పడుతుందని రాబోయే కాలంలో విరివిగా ఇటువంటి కార్యక్రమాలలో వాలంటర్లు పాల్గొని సహజ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్.విశ్వేశ్వర నాయుడు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి. సుధాకర్, మెడికల్ఆఫీసర్ ఎస్రా బేగం వారి సిబ్బంది, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వ రమ్మ, డా.గంగాధర్, డా.నాగలక్ష్మి దేవి, డా. రామకృష్ణ, డా.మాధవరావు, డా.శ్రీకాంత్ రెడ్డి, టీవీ అరవింద్, షఫీద్దీన్, రాజారెడ్డి, రేష్మ, ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ న్యాయం, ఈ- ఫైలింగ్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### -రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
డిజిటల్ న్యాయపాలన వల్ల విని యో గదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని, విద్యార్థులు డిజిటల్ పాలన, ఈ ఫైలింగ్ వాటిపై అవగాహన కలిగి ఉండా లని రాష్ట్ర వినియోగదారుల సం ఘా ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం హిందూపురం మోడల్ స్కూల్ లో ప్రధాన అధ్యాపకులు రమేష్ అధ్యక్షతన వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని 18 నుండి 24 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా హిందూపురం మోడల్ హైస్కూల్, కళాశాలల విద్యార్థులకు డిజిటల్ పాలన వ్యవస్థ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నదాత రామిరెడ్డి, సామాజిక సేవా కార్యకర్త నాగజ్యోతి, హిందూపురం గోరింటాకు వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, డిజిటల్ న్యాయం అంటే ఇ-కోర్టులు, వర్చువల్ విచారణలు, ఈ-ఫైలింగ్ వంటి సాంకేతికతల ద్వారా కేసులను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై, కన్జ్యూమర్ అఫైర్స్ ఆధ్వర్యంలో




ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు అన్నదాత రామిరెడ్డి మాట్లాడుతూ, విద్యా ర్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే నష్టపోయిన వాటికి సత్వర న్యాయం జరుగుతుందని, విద్యార్థి దశ నుండి పోరాట పటిమ కలిగి ఉండాలని పేర్కొన్నారు. సామాజిక సేవ కార్యకర్త నాగజ్యోతి మాట్లాడుతూ, కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యతలో లోపం గాని, కొలతలలో తేడాలు గమనించిన వెంటనే అధికారులను కలిసి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని, అలా పరిష్కారం కాని ఫిర్యాదులపై వినియోగదారుడు జిల్లాస్థాయి కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కమీషన్ లో ఫిర్యాదు చేసి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పట్టు రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పట్టు రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి రైతు సంఘం నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, సోమకుమార్, నవీన్, సిద్దారెడ్డి తదితరులు మాట్లాడారు. పట్టు రైతులకు పెండింగ్ లో ఉన్న రూ.70 నుంచి రూ.80 కోట్ల ప్రోత్సాహక బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే మల్బరీ షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 90 శాతం రాయితీ ఇచ్చి పట్టు రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో పట్టు రైతులకు ఇచ్చే రాయితీలు ఇవ్వకపోవడంతో ఇక్కడ పండించిన పట్టును రైతులు కర్ణాటకకు తీసుకెళ్లి విక్రయించాల్సిన పరిస్థితులు నెలకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులకు అధిక భారంతో పాటు పట్టు రీలర్లకు పూర్తి స్థాయిలో పట్టు గూళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే మార్కెట్ లో ఆన్ లైన్ పేమెంట్ సిస్టమ్ ను త్వరితగతిన అమలు చేయాలని కోరారు. అనంతరం షెడ్లకు, మల్బరీ మొక్కలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14కోట్ల రాయితీను విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు రామకృష్ణా రెడ్డి, హనుమంతరాయప్ప, రాజేష్, శంకర తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఇటీవల డాక్టరేట్ అందుకున్న మండల విద్యాశాఖాధికారి గంగప్పను సీఆర్ఎంటీలు, పీటీఐలు, ఎంఐఎస్ కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఈఆర్పీలు, మధ్యాహ్నం ఏజెన్సీలు గురువారం ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అలాగే ఎంజీఎం పాఠశాలలో హెచ్ఎంల సమావేశంలో హెచ్ఎంలు ఎంఈఓను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ వృత్తిపరంగా అందరినీ కలుపుకుని పని చేయిస్తారన్నారు. అదేవిధంగా కళలకు ప్రాధాన్యత ఇస్తారని, సకల కళాకోవిదుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 ప్రసన్నలక్ష్మీ, హెచ్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దీపికను అభినందించిన వైకాపా అధినేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి నం దుకు నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డిని వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సమన్వయ కర్త దీపిక, వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటి సంత కాల సేకరణ కార్యక్రమంతో పాటు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని సూచించినట్లు దీపిక వివరించారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించే విధంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఇదే సందర్భంగా పార్టీ కార్యాలయం పై జరిగిన దాడి గురించి జగన్ కు వివరించినట్లు ఆమె తెలిపారు.

# "ఆరోగ్యాంధ్రప్రదేశ్" లక్ష్యం -నేటి నుండి సఖి సురక్ష నమోదు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో సఖి సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 35 సంవత్సరాలు పైబడిన మహిళలు అందరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" లక్ష్యం దిశగా మెప్మా ముందడుగు వేస్తూ హిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి, ఆర్థిక సురక్షిత సాధించడమే సఖి సురక్ష ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నెల 19, 20వ తేదీల్లో పట్టణంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మేళాపురం సర్కిల్ లో ఉన్న మీ సేవా సెంటర్, ఉదయం 11.30 గంటలకు షాదీ మహల్, రహమత్ పురంలలో పేర్ల నమోదు జరుగుతుందన్నారు. అర్హత కలిగిన మహిళలందరూ హాజరై ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సఖీ సురక్ష ఈ క్రింది వాడిని లక్ష్యాలుగా ఎంచుకున్నట్లు తెలిపారు. ఉచిత ఆరోగ్య పరీక్షలు - (35 సవత్సరాలు పై బడిన స్వయం సహాయక (గ్రూప్ మహిళకు), ఒక సంవత్సరంలో ఒక లక్ష మందికి పైగా మహిళలకు పరీక్షలు, ఆధునిక యంత్ర సామాగ్రితో ఇంటివద్దనే హెల్త్ స్క్రీనింగ్, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫారసులు, సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు.దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు / మధు మేహం/ థైరాయిడ్ / కొలెస్ట్రాల్ / గుండె జబ్బులు ప్రమాదం, పోషకాహార లోపాలు- రక్త హీనత/ విటమిన్ లోపం / ప్రోటీన్ లోపం /బిఎంఐ, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు-రొమ్ము/ గర్భాశయం/ నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, మానసిక ఆరోగ్యం-డిప్రెషన్ / ఆందోళన / ఒత్తిడి/కౌన్సిలింగ్ అవసరాలకు వైద్య పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో నమోదు చేసుకున్న మహిళలకుఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. దీనికి తోడు ఏడాదికి కనీసం 4 సార్లు రెఫరల్ సౌకర్యం- అవసరమైన ఆసుపత్రులకు సిఫారస్సులు, డిజిటల్ ఆరోగ్య రికార్డులు, పి హెచ్ ఆర్ ద్వారా సురక్షితంగా నిల్వ ఉంటాయన్నారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలతోపాటు అర్హత కలిగిన మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# ఈట్ స్ట్రీట్లో సమస్యల పరిష్కారానికి చర్యలు ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ
కాకినాడ నగరంలోని ఈట్ స్ట్రీట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసు కుం టామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలి పారు. గురువారం ఉదయం ఆయన ఈట్ స్ట్రీట్ను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈట్ స్ట్రీట్కు సంబంధించిన వ్యాపారస్తులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఇంచార్జ్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజ్ ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని,అలాగే ఆదివారం రోజున ఈట్ స్ట్రీట్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.వ్యాపారస్తుల సమస్యలపై ఇంచార్జ్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈట్ స్ట్రీట్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.




ఈ పర్యటనలో అద న పు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబా బు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 19, డిసెంబర్ 2025

## బడేటి రాధాకృష్ణను సన్మానించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,విజయ నాయక్ దంపతులు..



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి. రాధాకృష్ణ (చంటి) ని ఆయన పార్టీ ఆఫీస్‌లో గురువారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,విజయ నాయక్ దంపతులు మరియు ఏలూరు జిల్లా టెలికం డైరెక్టర్ షేక్ సుభాని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బడేటి రాధాకృష్ణ ను శాలువతో సత్కరించారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పాటి. వెంకట్రావు, పోతరాజు. నరేష్ చౌదరి, పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా కృషి

### మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పంట సాగులో రైతులకు యూరియా కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురంలో ప్రసన్న విఘ్నేశ్వర ఫంక్షన్ హాలులో రామచంద్రపురం సబ్-డివిజన్ పరిధిలోని ఎరువులు వ్యాపారులు, సహకార సంఘాల సమన్వయ సమావేశంలో వాసంశెట్టి సత్యం పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు దాళ్వా పంటకు అవసరమైన యూరియా రైతులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎవరూ యూరియా కోసం అధైర్య పడవద్దని విడతల వారీగా పంటకు అవసరం మేర సరఫరా జరుగుతుందన్నారు. అలాగే ముందుగానే పంట విస్తీర్ణం మొత్తానికి కావాల్సిన యూరియా ఒకేసారి తీసుకుని నిల్వ ఉంచుకోవద్దని, దాని వల్ల అవసరమైన రైతులకు తగిన సమయంలో ఎరువులు అందని పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అలాగే ప్రైవేటు రిటైల్ ఎరువుల డీలర్ల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రామచంద్రపురం ఏవో మణిదీప్ మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి ప్రతి రైతుకు యూరియా సరైన సమయానికి చేరేలా పనిచేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అమ్రుత్, కె గంగవరం ఏవో సద్గురు మూర్తి, రామచంద్రపురం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకా సురేష్, ప్రసన్న విఘ్నేశ్వర సత్తి వెంకటరెడ్డి, కె గంగవరం డీలర్, సెక్రటరీ పెదబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, సొసైటీ సిఈవో లు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా సంక్రాంతి సంబరాలు

- టూరిజం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాం.
- ఆత్రేయపురం లో జరిగిన సన్నాహక సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - జనవరి 11,12,13 తేదీల్లో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించడానికి సమాయత్తం అవుతున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం ఆత్రేయపురం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో పి శ్రీకర్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సంక్రాంతి సంబరాల సన్నాహక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణకు ప్రభుత్వం నుంచి సహకారం అందుతుందన్నారు. కలెక్టర్, అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. గోదావరి ట్రోఫీ అసోసియేషన్ కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వం అసోసియేషన్ కలిపి సంబరాలు విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో మరిన్ని ఈవెంట్లు నిర్వహించాలని చూస్తున్నట్లు తెలిపారు. డ్రాగన్ పడవపోటీలు, ఈత పోటీలు, గాలిపటాల పోటీలు, ముగ్గుల పోటీలు అదనంగా లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. కోనసీమ ఉత్సవం మాదిరిగా స్టాల్స్ ఏర్పాటు చేసి మన ప్రాంతానికి సంబంధించిన స్వీట్లు వంటకాల ప్రదర్శన, మార్కెటింగ్ జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలోనే పిల్లలకు క్రీడల ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయన్నారు. లొల్ల లాకుల నుంచి తాడిపూడి వారధి వరకు స్పీడ్ బోటు పర్యాటకులు బోటు రైడ్ చేసుకునేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వాడపల్లి ఆలయం వద్ద రిసార్ట్స్ కట్టి టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 11,12 రాత్రి మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో రెండు ఈవెంట్లు జరపడానికి నిర్ణయించామన్నారు, దానికోసం సెలబ్రిటీలకు సైతం ఆహ్వానం పలికే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి జరిగితే భవిష్యత్తులో ఇక్కడి వారంతా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు పొందే అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వాడపల్లికి తరలివస్తున్న భక్తుల వల్ల రావులపాలెంలో ఆతిథ్య రంగం ఎంతో అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మన ప్రాంతంలో ఉన్న వనరులు భూమికగా తీసుకొని పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, కుసంపూడి రామకృష్ణంరాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పేద బడుగు బలహీన వర్గాల కుటుంబలకు చదువు భారం కాకుడదనే మంచి ఆలోచనతో ఈ కూటమి అందరికీ ఉచిత విద్య సక్రమంగా అందించలు ఉద్దేశంతో ప్రభుత్వలు తీసుకొచ్చిన మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు రుచికరంగా అందించాలని టిడిపి యువ గళం నాయకులు ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఇలానే మంచి భోజనం రోజు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్, మోడీ మంచి ఆశయాలతో ఈ పథకాన్ని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందిస్తుందని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ లు లతో పాటుగా టీడీపీ నాయకులు జి. వి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, తిగిరిపల్లి కనకరత్నం, రమణ, జాన్ బాబు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శిబిరం ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు పిఎం ఉషా స్కీమ్ లో భాగంగా కృత్రిమ మేధస్సు పై మూడు రోజుల శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి సునీత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న నేటి సాంకేతిక పరిజ్ఞానంనకు అనుగుణంగా అధ్యాపకు లందరూ శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో డిసెంబర్ 18 తేది నుంచి 20 తేదీ మద్య మూడు రోజుల శిక్షణ శిభిరంను ఏర్పాటుచేశామని తెలిపారు ,ఈ శిభిరం నందు జెనెరటివే ఏఐ టూల్స్ ఫర్ ఎడ్యుకేటర్స్ అనే ప్రదాన అంశంతో శిక్షణ ఇవ్వబడుతుందని మొత్తం 50 మంది అద్యాపకులు వివిద కళాశాలల నుండి హాజరైయ్యారని చెప్పారు. ఈ శిభిరం నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి వాడే పాఠ్య ప్రణాళిక, కంటెంట్ సృష్టి,మూల్యాంకనం,పరిశోధన మద్దతుల గూర్చి వ్యక్తిగతీకరించిన అభ్యాసం కోసం ఎ1 సాధనాలు ఎలా వాడ వచ్చో హ్యాండ్స్ ఆన్ ప్రాక్టీస్ ద్వారా నేర్పిస్తారని తెలియచేశారు . ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డా.సి. హెచ్. కృష్ణ ముఖ్యఅతిదిగా ఆన్లైన్ లో హాజరై డిజిటల్ యుగంలో ప్రతి అధ్యాపకులు కృత్రిమ మేధ పై శిక్షణ పొందాలని కోరారు. ప్రత్యేక అతిధిగా డా.డి.చెన్నారావు,ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగ్గంపేట హాజరై మానవ సేవలకై కృత్రిమ మేధస్సు ఒక అద్భుతమైన వనరని దాన్ని సవ్యంగా ఉపయోగించుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.మరో అతిధి బసవరాజు అసోసియేట్ డైరెక్టర్ బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మాట్లాడుతూ ఏఐ సాంకేతిక జ్ఞానం ప్రతి ఒక్కరికీ నేడు ఆవశ్యకంగా మారిందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్స్ గా డా.ప్రయాగ మూర్తి ప్రగడ మరియు కె సురేశ్ వ్యవహరిస్తున్నారు. నారాయణ స్వామి, బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరా బాద్ శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె వేంకటేశ్వర రావు,అధ్యాపకులు వి.రామారావు, డా.మదీనా, డా.శివ ప్రసాద్,శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా.బంగార్రాజు,సతీశ్,మేరీ రోజలీనా, పుష్పా,రాజేష్ సత్యనారాయణ,ధర్మరాజు, దివ్య, రామలక్ష్మి,కమల,కళావతి వివిద కళాశా లల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సెక్రటరీగా పద్మశ్రీ బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పోలవరం మండలం గూటాల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా కె.పద్మశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పద్మశ్రీ గతంలో టీ నర్సాపురం మండలంలో పంచాయతీ కార్యదర్శి గా పని చేశారు. గ్రేడ్ వన్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. బుధవారం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు, డిప్యూటీ ఎంపీడీవో తాతి విజయ కుమారి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పద్మశ్రీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు గ్రామంలో శానిటేషన్, మంచినీరు పరంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలియజేశారు. స్వచ్ఛ గ్రామానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# ఏజెన్సీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి

### ప్రగతిశీల విద్యార్థి సంఘం



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఏజెన్సీ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) డిమాండ్ చేసింది. మండలంలో బూసరాజుపల్లి , దొరమామిడి, కామయ్యకుంట ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలలు, విప్పలపాడు ఏకలవ్య పాఠశాల సందర్శనకు వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికి ఏజెన్సీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బూసరాజుపల్లి పాఠశాల దగ్గర వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఈ. భూషణం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని పాఠశాలలలో తరగతి, వసతి గదులు, మరుగుదొడ్లు,డైనింగ్ హాల్ , ఫ్యాన్లు, లైట్లు, ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఆశ్రమ గురుకుల గిరిజన సంక్షేమ వసతి గృహాలకు సరఫరా చేసే సరుకులు, కూరగాయలు, గుడ్లు వంటివి కాంట్రాక్టర్ టెండర్లలో ఒక రకం చూపించి, సరఫరా చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు లేని నాసిరకం పాడైపోయిన సరుకులు, కూరగాయలు, గుడ్లు, కోడి మాంసం సరఫరా చేస్తున్నారని తెలిపారు.. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఐటీడీఏ పిఓ,డిడిలకు చెప్పిన పట్టించుకోవడంలేదని అన్నారు. దీనివల్ల విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. కావున కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని కోరారు. ఈ పాఠశాలలలో నామమాత్రపు వార్డెన్లు ఉండటం వల్ల విద్యార్థులకు పూర్తిగా న్యాయం చేయలేకపోతున్నారు. కాబట్టి పూర్తి బాధ్యతలతో కూడిన రెగ్యులర్ వార్డులను నియమించాలన్నారు. విప్పలపాడు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు అన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎక్కువ శాతం విష జ్వరాలకు గురవుతున్నారు. మెడికల్ చెకప్స్ చేసేవారు కూడా లేక, విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. అల్లి కాలువ దగ్గర ఉన్న మల్టీస్పెషల్టి హాస్పిటల్ వెంటనే నిర్మాణం చేయాలన్నారు. బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉన్న ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ కు నూతన భవనాలు మరియు బాలికల వసతి గృహానికి అదనపు భవనాలు, ఇప్పలపాడు ఐటిఐ కాలేజీకి హాస్టల్ భవనాలు వెంటనే నిర్మాణం చేయాలని కోరారు. బుట్టాయగూడెం శివాలయం దగ్గర నిర్మాణ పనులు ఆగిపోయిన డిగ్రీ కళాశాలకు అధిక నిధుల, కోట రామచంద్రపురం దగ్గర ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు స్థలం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలలో జువైనల్ జస్టిస్ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు వంట సామాగ్రి దుస్తులు తదితర సామాగ్రిని పంపిణి చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రతిపాడు మండలం పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో పెద్దిపాలెం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందించారు.రెడ్ క్రాస్ సంస్థ ఆర్థిక సహకారంతో బాధిత కుటుంబాలకు అవసరమైన వంట సామాగ్రి, తార్పాలిన్ షీట్లు, వస్త్రాలు, దోమతెరలు, బరకం వంటి సామగ్రి శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో సాధ్యమైనంత సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రభ గారు ,స్తానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 600 చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడి లో గల శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ నందు గురువారం 0 నుండి 15 సంవత్సరం లోపు పిల్లల కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులుచే వైద్య పరీక్షలు నిర్వహించారని, సుమారు 600 మందికి పైగా వివిధ ప్రవేట్ పాటశాలల్లో చదివే విద్యార్థులు ఈ శిబిరానికి హాజరయ్యారు. దంత వైద్య, కంటి వైద్య విబాగాలు, చిన్న పిల్లలు ఎదుర్కొనే అనారోగ్యాలకు సంభందించిన పిడియాట్రిక్, గైనిక్, జనరల్ సర్జన్ విభాగాలకు చెందిన డాక్టర్లు వివిధ వైద్య పరీక్షలు ఉచితం గా చేసి వారికి అవసరమైన మందులు అంధ చేశారు. మరో రెండు రోజుల పాటు వైద్య శిభిరం కొనసాగుతుందని సి.ఈ.ఓ సుధీర్ తెలిపారు. డా.శాంతి, డా.సాగర్, డా.రాజరాజేశ్వరి, డా.రామారావు, డా.జగదీష్, డా.ప్రశాంత్, డా.మౌనిక, డా.రేణుక, డా.శ్రీరామ్ వైద్య సేవలు అందించారు.

## డిఈఓ నాగేశ్వరరావుతో ప్రవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు భేటీ. రాష్ట్ర అధ్యక్షుడు జి.వి రావు, అపుస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. సత్తిబాబు సంయుక్త భేటీ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి పి. నాగేశ్వరరావుని బుధవారం అమలాపురంలో ప్రవేటు విద్యాసంస్థల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు అపుస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. సత్తిబాబుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జి.వి.రావు నాగేశ్వరరావుకి వివరించారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణ ప్రక్రియలో నియమ నిబంధనలను సరళీకృతం చేయవలసిన అవసరం ఉందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి తనవంతు కృషి చేస్తున్న జి. వి.రావు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని డిఈఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ టెన్త్ క్లాస్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి పాఠశాల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఉత్తీర్ణత శాతంపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కోరారు.

## ఆర్డీవో ఆఫీస్ కొనసాగించాలని కౌన్సిల్ తీర్మానం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం ఆర్డీవో ఆఫీస్ కొనసాగించాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈమేరకు రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం కౌన్సిల్ హాల్ లో చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీ దేవి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రం లో మండలాలు, జిల్లాలు పునర్విభజనలో భాగంగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే నెల రోజులు లోగా వారియొక్క హెూదాతో కూడిన అభ్యంతరాలు తెలియజేయాలని కోనసీమ జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫి కేషన్ లో తెలియజేయడం ఈ నేపథ్యంలో పట్టణ , నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు వై. ఎస్. ఆర్. సి. పి. కి చెందిన 15 మంది కౌన్సిలర్లు, కో-అప్షన్స్ సభ్యులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి టేబుల్ ఎజెండాగా తీసుకురావాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కె. వి. ఆర్. ఆర్. రాజుకి అందజేశారు.దింతో మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా తీసుకురావడంతో ఆర్డీవో ఆఫీస్ ను కొనసాగించాలని కౌన్సిల్ తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, మున్సిపల్ చీఫ్ విప్ వాడ్రేవు సాయి ప్రసాద్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 19, డిసెంబర్ 2025

## డిసిసిబి చైర్మన్ వీరాంజనేయులును కలిసిన ఎలమంచిలి మండలం పిఏసిఎస్ చైర్మన్లు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులును పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం సహకార సంఘాల చైర్మన్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. భీమవరంలో జరిగిన సొసైటీ చైర్మన్ ల శిక్షణ శిబిరం సందర్భంగా చైర్మన్ వీరాంజనేయులును కలిసినట్లు ఎలమంచిలి మండలం సొసైటీ చైర్మన్లు తెలిపారు. చైర్మన్ వీరాంజనేయులును కలిసిన వారిలో ఎలమంచిలి సొసైటీ చైర్మన్ బొప్పన హరి కిషోర్, శిరగాలపల్లి సొసైటీ చైర్మన్ చిలుకూరి బాలాజీ, చించినాడ సొసైటీ చైర్మన్ రుద్ర రాజు సత్య నారాయణ రాజు,నారిన మెరక సొసైటీ చైర్మన్ దేగల సత్యనారాయణ, ఏనుగు వాని లంక సొసైటీ చైర్మన్ ఇనుకొండ వెంకటేశ్వరరావు, మేడపాడు సొసైటీ చైర్మన్ అడ్డాల వెంకట సత్య రాజశేఖర్, కాజ సొసైటీ చైర్మన్ పంజా నరసింహారావు తదితరులు ఉన్నారు.

## స్టేట్ లెవెల్ టీచర్స్ టోర్నమెంట్" ను సందర్శించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరుగుతున్న "స్టేట్ లెవెల్ టీచర్స్ టోర్నమెంట్" ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గురువారం సందర్శించారు.టోర్నమెంట్ లో పాల్గొన్న టీచర్స్ తో జగదీశ్వరి మాట్లాడారు. వారితో కరచాలనం చేసి మంచి ప్రతిభ చూపించాలని ప్రోత్సాహించారు. వారితో క్రికెట్ ఆడి ఉత్సాహాన్ని అందించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని జగదీశ్వరి సూచించారు.శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరితో,రాష్ట్ర టెలికాం డైరెక్టర్ సుభాని ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్, టీడీపీ నాయకులు ఉప్పటి, వెంకట్రావు, రాజు, కొవ్వాసు శ్రీను, పోతరాజు. నరేష్ చౌదరి, పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి యూనియన్ ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

అనారోగ్యంతో మృతి చెందిన పోలవరం ఆటో డ్రైవర్ గొడ్డాటి నాగు కుటుంబానికి మదర్ తెరెసా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంతైనా ఊరట కలిగిస్తుందని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా యూనియన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇస్తూ, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జుజ్జువరపు నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు యారమల సూర్యప్రకాష్, ట్రెజరర్ బచ్చు రాంబాబు, ఎం.సూరిబాబు తదితర ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కృషి

### ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి సుడిగాలి పర్యటన.

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

గిరిజన ప్రాంతాల విద్య వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి అన్నారు. మండలంలోని బూసరాజుపల్లి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను, ఇప్పలపాడు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, దొరమామిడిలో గిరిజన సంక్షేమ బాలుర ఉన్నతపాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి, సభ్యురాలు కాకి లక్ష్మీ సంయుక్తంగా సందర్శించారు. అయా పాఠశాలల్లో మౌలిక వసతులను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనాస్థాయిలను విద్యార్థులతో నేరుగా మాట్లాడి



తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలో పనిచేసే ఉపాధ్యాయులు సేవాభావంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఉన్నత విద్యల ద్వారానే గిరిజనుల జీవన నాణ్యత, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. దొర మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కావలసిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సేవలు అందించడంలో సిబ్బంది ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈయన వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్ రావు, డివైఈవో కె రవి ప్రసన్న కుమార్, ఎ టి డబ్ల్యూ ఓ లు శ్రీవిద్య, జనార్దన్ రావు, జిసిసి డైరెక్టర్ మడకం కన్నప్ప రాజు, తదితరులు ఉన్నారు.

## మండల స్థాయిలో కెరీర్ ఫెస్ట్ విద్యార్థుల్లో కెరీర్ అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

సమగ్ర శిక్షా అభియాన్ ఉత్తర్వుల మేరకు మండల స్థాయిలో గురువారం "కెరీర్ ఫెస్ట్" కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈదులగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8, 9 తరగతుల విద్యార్థులకు భవిష్యత్ కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు.కెరీర్ ఫెస్ట్‌లో విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న వృత్తులను ప్రతిబింబించే వేషధారణలతో స్టాళ్లను ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. పోటీలలో ZPHS ఈదర పాఠశాల ప్రథమ స్థానం సాధించగా, ZPHS ఈదులగూడెం విద్యార్థులు ద్వితీయ స్థానం, ZPHS శోభనాపురం విద్యార్థులు తృతీయ స్థానం దక్కించుకున్నారు.అలాగే ZPHS అడవి నెక్కలం, ZPHS ఎం. సురవరం పాఠశాలలు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న కెరీర్ ఫెస్ట్‌కు అర్హత సాధించాయని మండల విద్యాశాఖాధికారులు ఎస్. హెబెల్, కె. ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు మరియు న్యాయనిర్ణేతలుగా తాడి ప్రసాద్, యామినీ కృష్ణప్రియ వ్యవహరించారు.

# పోలవరం శాసనసభ్యులు బాలరాజు సగృహంలో ప్రత్యేక హెూమాలు

ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

మాస శివరాత్రి పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్య ఐశ్వర్యాల కోసం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దంపతులు గురువారం తమ నివాసంలో ప్రత్యేక హెూమం కార్యక్రమాన్ని అత్యంత భక్తి భావంతో నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శివపంచాక్షరి మంత్రోచ్చారణలు, రుద్రాభిషేకాలు, హెూమ పూజలు ఘనంగా నిర్వహించబడినాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగాలని, ప్రజల సమస్యలు తొలగిపోవాలని, రైతులు, మహిళలు, యువత సుభిక్షంగా ఉండాలని శివపరమేశ్వరుని ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సేవే తమ ప్రధాన ధ్యేయమని, ఆధ్యాత్మిక శక్తితో ప్రజా సేవ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దేవుడి కృపతో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోరుతూ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవసరమైన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కళాశాల సిబ్బంది కోరారు. ఈ మేరకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్రరావు ఆధ్వర్యంలో గురువారం ఇప్పలపాడు లోని ఏకలవ్య పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మనేంద్ర మాట్లాడుతూ బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2009వ సంవత్సరంలో స్థాపించబడిందని ఆనాటి నుండి నేటి వరకు శాశ్వత బిల్డింగులు కళాశాలకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. 2018 సంవత్సరంలో కళాశాల నిర్మాణానికి కోటి



రూపాయలు మంజూరైనప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలవల్ల కళాశాల నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు. గతంలో కళాశాల నిర్మాణానికి కేవలం 6 గదుల కొరకే నిధులు మంజూరయ్యాయని, అవి కళాశాల తరగతులు నిర్వహించడానికి సరిపోవని అన్నారు. ప్రస్తుతం కళాశాలలో నాలుగు కోర్సులు నడుస్తున్నాయని వాటికి సుమారు 20 నుంచి 26 తరగతి గదులు అవసరమని తెలియజేశారు. బుట్టాయిగూడెం డిగ్రీ కళాశాల పోలవరం నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలని, ఈ కళాశాల గిరిజన విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ప్రస్తుతం కళాశాల ఎస్టీ బాలికల హాస్టల్ లో తాత్కాలికంగా తరగతులు నిర్వహించబడుతుందని తెలిపారు. కళాశాల శాశ్వత భవనాలకు నిధుల మంజూరు మరియు అదనపు తరగతుల మంజూరుకు ప్రయత్నం చేయాల్సిందిగా ఎస్టీ కమిషన్ చైర్మన్ ను అభ్యర్థించారు.

ఈసందర్భంగా కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ కళాశాల భవన సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్ అక్కులన్న, మర్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రేమ, ఆశ, క్షముక్రీస్తు బోధనలే జీవన మార్గం

### రెవ. పాకలపాటి ప్రభాకరరావు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ప్రేమ తత్వమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమానురాగాలతో జీవిస్తూ, ఏసుక్రీస్తునందు నిరీక్షణ కలిగి ఉండాలని సి.ఎస్.ఐ కృష్ణ–గోదావరి అధ్యక్ష ఖండ విశ్రాంత సీనియర్ గురువు రెవ. పాకలపాటి ప్రభాకరరావు పిలుపునిచ్చారు. మానవుల పాపపరిహారార్థమే క్రీస్తు ఈ లోకంలో జన్మించారని ఆయన ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో తెలిపారు.

ఆగిరిపల్లి మండలం కనసానపల్లిలోని పరిశుద్ధ పౌలు సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో రెవ. డీకన్ కొల్లూరి ఐజక్ జాన్ ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఆగిరిపల్లి ఎస్.ఐ కె. శుభశేఖర్, మండల విద్యాధికారి కె. ఆనంద్ కుమార్ హాజరై క్రిస్మస్ కేకు కోసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.వేడుకల్లో క్రిస్మస్ కేకు, కొవ్వొత్తుల ప్రదర్శనతో పాటు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. జె. ఆనందరావు, బి. భగవాన్ దాస్, ఆమోసు, కె. విజయ్ డేనియల్ తదితరులు పాల్గొనగా, అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ధర్నా



ప్రజా భూమి ప్రతినిధి–కుక్కునూరు

కుక్కునూరు మండల ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని లంకలపల్లి నుండి ఏలేరు వరకు మరమ్మతులు చేపట్టాలని రెండువా లేయర్ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద కుక్కునూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిపి ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు గోతులు ఉన్న రోడ్డు వద్ద రాస్తారోక జరిపారు ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంద ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను గాలికి వదిలేసిందని ఆంధ్ర సరిహద్దు నుండి ఏలేరు వరకు 43 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం గత ఎనిమిది నెలల క్రితం చేసినది నాసిరకంగా ఉందని ఈ రోడ్డు నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని ఎనిమిది నెలలు కాకముందే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నిత్యం ద్విచక్ర వాహనదారులు కార్లు ఆటోలు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని ఎవరికైనా అనారోగ్య పరిస్థితి ఉండి జంగారెడ్డిగూడెం భద్రాచలం హాస్పిటల్స్ కు వెళ్లే రోగులు సకాలంలో హాస్పిటల్స్ కు చేరక వైద్యం అందక ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులుకు నెమ్మక్కు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రోడ్డు నిర్మాణం చేయించడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబించారని రెండో లేయర్ రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బి.సత్యనారాయణ పార్టీ మండల కార్యదర్శి కల్లయ్య పిఓడబ్ల్యు నాయకులు ఎస్కే మున్ని ఉపేందర్ గంగరాజు దేవయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రావిచెర్ల బోర్వంచ గ్రామాల్లోని రైతులకు మామిడి తోటలపై అవగాహన సదస్సు, క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మామిడి పరిశోధన స్థానం నుంచి డాక్టర్ బి. కనకమహాలక్ష్మి పాల్గొని మామిడి తోటల్లో పూత ప్రారంభ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచాలని, పోటాష్ 5 గ్రాములు, జింక్–బోరాన్ 2 గ్రాములు, నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. చెట్లకు ఎండుకొమ్మలు తొలగించాలని, తేనె మంచు, తామర పురుగు వంటి రసం పీల్చే పురుగులు కనిపిస్తే ఇమ్మిడోక్లోప్రిడ్, ఫిప్రోనిల్, సాఫ్ లేదా క్లోరోతలోనిల్ మందులను సూచించిన మోతాదులో పిచికారీ చేయాలని చెప్పారు.పండు ఈగ నివారణకు ముందుగానే ఎర్రలు ఏర్పాటు చేసుకోవాలని, ఇవి మామిడి



పరిశోధన స్థానంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. కాయ కవర్లు ఉపయోగించి మామిడి ఎగుమతులను పెంచుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారి ఆర్. హేమ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని , కాయ కవర్లపై రాయితీ ఉందని, ఎకరాకు 6000 కవర్లు అందిస్తామని, కవర్లు, కూలీలకు కలిపి ఎకరాకు ?8,500 రాయితీ ఉంటుందని చెప్పారు. ఒక రైతుకు గరిష్టంగా 5 ఎకరాల వరకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు, గ్రామ సర్పంచులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించండి

ప్రజాభూమి–బుట్టాయగూడెం

పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని ఏలూరు జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కోరారు. ఏలూరు లో గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మను కలసిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు నియోజకవర్గం లోని పలు సమస్యలను జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించి, నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరారు. వారి వెంట బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, పోలవరం మండల పార్టీ అధ్యక్షుడు మంగిన వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు పాదం ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడ్ల వినోద్,నల్ల రాంబాబు, జల్లేపల్లి నరసింహారావు, రెల్లి కొండబాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు పోతుల శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, జల్లేపల్లి పెద్దబ్బులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలి



ప్రజా భూమి ప్రతినిధి,విజయవాడ

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలాదేవి రోడ్డు, ఏపిస్ రామారావు రోడ్డు, క్రీస్తు రాజపురం, గంగిరెద్దుల దిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గంగిరెద్దుల దిబ్బ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు నిర్ధారించుకోవాలని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలో గల అన్ని ప్రాంతాలలో ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీరు పై ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఎక్కడైనా దుర్వాసన వస్తున్నది అని తెలిసినచో వెంటనే అది కలుషితముగా లేదా క్లోరిన్ కలిపిన నీరా అనేది తెలుసుకొని ఒకవేళ కలుషితం కానీ పక్షంలో అది క్లోరిన్ ద్వారా కూడా వాసన వస్తుందని ప్రజలను అవగాహన కల్పించాలని ఒకవేళ కలుషితమైన పక్షంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ ప్రతిరోజు జరిగేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ లో శుద్ధమైన త్రాగునీరు మనం పంపిణీ ఎలా చేస్తున్నామో ప్రజల వద్దకు కూడా శుద్ధమైన తాగునీరు అంతే శుద్ధత తో వెళ్లేటట్టు నిర్ధారించుకోవాలని దానికి ఈ ప్రక్రియ ఎంతో అవసరం అని, దీనికి ఖచ్చితంగా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలలో సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్

**శబరిమల :** కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శబరిమల అయ్యప్ప క్షేత్రంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ రెండు రోజుల పాటు శబరిమలలో పర్యటించారు. రాజకీయాలకు అతీతంగా, ఒక సామాన్య భక్తుడిగా ఆయన ఈ యాత్రను చేపట్టారు. ఈనెల 17న, బుధవారం ఉదయం పుంగనూరు నుండి రోడ్డు మార్గాన



బయలుదేరిన రామచంద్రయాదవ్, రాత్రికి శబరిమల సన్నిధానం చేరుకున్నారు. ఈ సందర్భంగా, పంబ నుండి పవిత్ర సన్నిధానం వరకు ఉన్న కష్టతరమైన నడక మార్గంలో భక్తులతో కలిసి ప్రయాణించారు. మార్గమధ్యంలో భక్తులతో ముఖాముఖిగా సంభాషిస్తూ, వారికి అందుతున్న వసతులు, బస, పారిశుధ్యం, వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించి చలించిపోయారు.

**స్వామివారి దర్శనం – సేవా కార్యక్రమాలు:** బుధవారం ఉదయం, ఆయన స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు. తన భక్తిని చాటుకుంటూ స్వామివారికి వెండి దీపపు స్తంభాలను సమర్పించారు. శబరిమలలో నిరంతరం భక్తులకు సేవ చేస్తున్న ఆలయ సిబ్బంది సేవలను గుర్తించి, వారికి వెయ్యి టీ-షర్టులను అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.

**అధికారులకు వినతి:** పర్యటన అనంతరం, తాను క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలతో కూడిన ఒక సమగ్ర నివేదికను రూపొందించి, శబరిమల ఆలయ అధికారులకు వినతిపత్రం రూపంలో సమర్పించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, వైద్య సదుపాయాలను పెంచాలని, నడకదారిలో విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, "భక్తుల సేవయే భగవంతుని సేవ. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుని ఎంతో కఠోర నియమాలతో ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం మనందరి బాధ్యత. ఇక్కడి సమస్యలను కేరళ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం లభించే వరకు మా పార్టీ తరఫున కృషి చేస్తాం" అని తెలిపారు. ఆయన చొరవను పలువురు భక్తులు అభినందించారు.

## 4.84 లక్షల ఉద్యోగాలు కల్పించాం

**20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

**ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా**

**హెచ్ ఆర్డీ శాఖ కార్యదర్శి కోన శశిధర్**

ప్రజా భూమి ప్రతినిధి,విజయవాడ

ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 4,84,450 మందికి ఉద్యోగాలు కల్పించామని మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన గురించి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 4.84 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా నిర్వహించేలా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 1232 జాబ్ మేళాలు నిర్వహించాలని లక్ష్యం కాగా దాన్ని మించి 1483 జాబ్ మేళాలు నిర్వహించి, వీటి ద్వారా 99,665 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ఈ జాబ్ మేళాలలో 10,145 కంపెనీలు, సంస్థలు పాల్గొన్నాయని తెలిపారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా పని చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల డిమాండుకు తగ్గ నైపుణ్య వనరుల తయారు చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 6,84,310 ఎంఎస్ ఎం ఈ సంస్థలు 21,668 ఉద్యోగాలు కల్పించాయని చెప్పారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా సంక్రాంతి కల్లా లక్ష మందికి ఏఐ విద్యా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నర్సింగ్ కోర్సుల్లో జర్మనీ భాష నైపుణ్యాలను కూడా అనుసంధానం చేశామన్నారు..రాష్ట్రంలోని 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇందుకోసం విద్యార్థుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ, టెస్టులు పెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం తమ జిల్లాలో ఎలా అమలవుతోందని అనేది జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎంతో ఉపకరిస్తుందని, రోజూ విద్యార్థులకు స్లిప్ టెస్టులు పెడుతున్నామని, విద్యార్థులందరూ ఈ పరీక్షలు రాస్తున్నారా లేదా అనేది కూడా పర్యవేక్షించాలని చెప్పారు.

## హెల్మెట్ ధారణ పై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి



ఆగిరిపల్లి స్థానిక పెద్ద కొఠాయి సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు ఎస్సై శుభశేకర్ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి శుభశేఖర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక వేగం మరియు మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## కాకినాడ బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం పై ఏసీబీ దాడి....

**లంచం తీసుకుంటూ దొరికిన డిడి, సీనియర్ అసిస్టెంట్, రిటైర్డ్ ఉద్యోగి...**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలోని జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం మెరుపుదాడి నిర్వహించారు. కారుణ్య నియామకం, పెన్షన్ సెటిల్మెంట్ పనుల నిమిత్తం 40 వేల లంచం తీసుకుంటూ డిప్యూటీ డైరెక్టర్ ఎం లల్లి, సీనియర్ అసిస్టెంట్ కారెపు సూర్య శివప్రసాద్లు ఏసీబీ అధికారులకు రెడ్హ్యాండెడ్గా చిక్కారు. కాట్రేనికోన మండలం అదవిపేటకు చెందిన గెద్దాద చక్రవర్తి నుంచి ఈ మొత్తం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. లంచం వ్యవహారంలో మాజీ ఉద్యోగి యాదల సత్యనారాయణను మధ్యవర్తిగా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. బాధితుడు చక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ కిషోర్ నేతృత్వంలో అధికారులు ఉచ్చు బిగించారు. లంచం తీసుకుంటున్న సమయంలో నిందితులను పట్టుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, వారిని రిమాండ్కు తరలించనున్నట్లు తెలిపారు.

## ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి

**అధికారులను ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో ఈ నెల 20న ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెల 3వ శనివారం, డిసెంబర్ 20 తేదీ న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల పర్యావరణంలో అవకాశాలు -స్వయం ఉపాధి, వ్యవస్థాపకత పర్యావరణ రంగాలలో అవకాశాలు అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా అంతట నిర్వహించాలని ఆయన ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సంబంధించి ముందు రోజు శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు ద్వారా ప్రచారం చేయించి, శనివారం రోజున ఏ జరిగే కార్యక్రమాల ప్రదేశాల వివరాలు ప్రజలందరూ అందరికీ తెలిసేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపరచడం చేయాలని, వేస్టు కు సంబంధించిన వస్తువులను సేకరించి ఒక చోట ఉంచాలన్నారు. అన్ని మేజర్ హెడ్ క్వార్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు సంస్థలు మరియు ప్రజల నుండి వేస్టును సేకరించాలన్నారు.పర్యావరణంలో అవకాశాలు స్వయం ఉపాధి వ్యవస్థాపకత పర్యావరణ రంగాలలో అవకాశాలు అనే థీమ్ పోస్టర్ లను జన సమర్థం గల ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు వివిధ సంస్థల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన పెంపకోవడమే కాకుండా తమ బాధ్యతగా స్వీకరించి ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయవలెను. వేస్టు వల్ల ఆరోగ్యం పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. వేస్ట్ కు సంబంధించిన ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు మానవహారం ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర డిసెంబర్ నెల థీమ్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్నపర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు ప్రభుత్వ వసతి గృహాలు పరిశ్రమలు ఆర్టీసీ బస్టాండ్ మార్కెట్ యార్డు రైతు బజార్లు దేవాలయాలు పర్యాటక ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి , ప్రజలకు కలిగే మేలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందు పరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వర్ణాంధ్ర వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి



ప్రజా భూమి ప్రతినిధి,విజయవాడ

అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం వి ఎస్ఎన్ మాల్, వాల్ట్ పట్ గాయత్రీ నగర్ లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వివిఎస్ఎన్ మాల్, వాల్ట్ పట్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మతాలకతీతంగా మానవత్వం

## దీక్షాపరులకు సేవా కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



మండల కేంద్రం ఆగిరిపల్లిలో గురువారం మతసామరస్యానికి ప్రతీకగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం సోదరులు షేక్ ఇబ్రహీం, షేక్ అలీ సంయుక్తంగా అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దీక్షాపరులకు స్వయంగా భోజనం వడ్డిస్తూ సేవాభావాన్ని చాటారు. మతాలకతీతంగా మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లిన ఈ కార్యక్రమం స్థానికుల్లో ప్రశంసలు అందుకుంది.ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించిన గురుస్వాములు యండూరు నరసింహ , సంజం రామకృష్ణ, కావూరి శ్రీను తదితరులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పోలవరం



నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కొండపాటి రామకృష్ణ తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని కండ్రికగూడెంలో గురువారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ హిందూ సమ్మేళనానికి అత్యధిక సంఖ్యలో హిందూ బంధువులు కుటుంబ సమేతంగా హాజరయ్యారని చెప్పారు. దైవ భక్తితో సమానంగా దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. కుటుంబాలలోని చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి, దేశభక్తి కలిగి ఉండడానికి, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే విధంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ పరివారంలో సభ్యులను చేయాలని సూచించారు. హిందూ బంధువులను ఉద్దేశించి గీత ఆశ్రమం స్వామీజీ శ్రీ సత్యానందగిరి స్వామీజీ మరియు దొరసానిపాడు ఆశ్రమం స్వామీజీ, కామయ్యపాలెం సాయి ఆశ్రమం స్వామీజీ అనగానంద స్వామి, ఆర్ఎస్ఎస్ ఏలూరు జిల్లా ప్రచారక్ విశ్వనాథ్ ముఖ్యవక్తలుగా ప్రసంగించారు. హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలని, మన పురాణ గ్రంథాలైన రామాయణ, మహాభారత, భాగవత గ్రంథాలను పఠించడం ప్రతి ఒక్కరు నిత్య కృత్యంగా చేసుకోవాలని సూచించారు. " గడప లోపల కులం, గడప బయట అందరూ హిందువులం" అనే భావంతో మనమంతా ఐకమత్యంగా ఉండడం ద్వారా భారతదేశం యొక్క సమగ్ర అభివృద్ధిని శాంతిని సామరస్యాన్ని సహృద్భావాన్ని పెంపొందించగలుగుతామని, రాబోయే తరానికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని అందించగలుగుతామని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశ యొక్క అష్టాదశ శక్తి పీఠాలను, ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించాలని, తద్వారా వారి యొక్క జన్మ సార్థకతను సాధించాలని భావిస్తున్న సందర్భంలో 1000 సంవత్సరాల బానిసత్వాన్ని ఛేదించి 2047 కి అభివృద్ధి చెందిన అగ్రగామ్యంగా భారతదేశాన్ని నిలబెట్టాలంటే హిందువులందరూ ఐకమత్యంగా చేయి చేయి కలిపి నడవాలని అన్నారు.ం

## అరుదైన శస్త్రచికిత్సకు ఎస్టీయూ వారిచే ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి



విద్యాశాఖలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్గా పనిచేస్తున్న షేక్ బాజీ కుమార్తె అరుదైన దవడ వ్యాధితో బాధపడుతూ గుంటూరు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శస్త్రచికిత్సకు భారీ ఖర్చు అవసరమైన నేపథ్యంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆగిరిపల్లి మండల శాఖ ఉపాధ్యాయుల వద్ద నుంచి విరాళాలు సేకరించింది.ఎస్టీయూ ద్వారా రూ.1,09,801, మండల విద్యాశాఖ అధికారి%-%1 ద్వారా రూ.1,02,000, ఈదర హైస్కూల్ సిబ్బంది రూ.76,000, ఆగిరిపల్లి తహసిల్దార్ 5,000 మరియు ఇతరుల నుంచి రూ.32,000 కలిపి మొత్తం రూ.3,20,000 ఆర్థిక సహాయాన్ని బాధిత ఉపాధ్యాయుడికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడి నరసింహారావు, మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఆపద సమయంలో ఎస్టీయూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రహీత షేక్ బాజీ స్పందిస్తూ, మండలంలోని ఉపాధ్యాయులు, అధికారులు అందించిన సహాయం తమ కుటుంబానికి పెద్ద ధైర్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ చౌటపల్లి సురేష్ కుమార్, అంకం వెంకటేశ్వరరావు, రామిల్ల సాంబశివరావు, ఇతర జిల్లా, మండల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.